

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 125 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | గురువారం 19 డిసెంబర్ 2024 | వెల : 4/-


# ఆ ఇద్దరు కలిసి
# దేశ పరువు తీశారు

- దేశంలో వ్యాపారం చేయాలంటే లంచం ఇచ్చే పరిస్థితిని తెచ్చారు
- అదానీ అవినీతిపై మోదీ ఎందుకు మాట్లాడటం లేదు
- అదానీపై విచారణ జరిపించాలని డిమాండ్
- భారత వ్యాపార సంస్థలు అవినీతిలో కూరుకుపోయాయని విమర్శ
- అదానీ విషయంలో కేసీఆర్ స్టాండ్ ఏంటో చెప్పాలి
- బీజేపీ పెద్దల కాళ్ళు మొక్కి అరెస్టును తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు.





హైదరాబాద్

ప్రధాని మోదీ, బీజేపీపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు. 75 ఏళ్లుగా దేశ ప్రతిష్ఠను కాంగ్రెస్ పార్టీ పెంపొందించిందని... మోదీ, అదానీ కలిసి దేశ పరువు తీసేశారని విమర్శించారు. అదానీ అవినీతిని మోదీ ఎందుకు ప్రశ్నించడం లేదని అసహనం వ్యక్తం చేశారు. అదానీపై వచ్చిన ఆరోపణలు, మణిపూర్ అల్లర్ల అంశంపై కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ కాంగ్రెస్ నేతలు ఛలో రాజ్ భవన్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందులో భాగంగా రాజ్ భవన్ సమీపంలో సీఎం భైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోదీ, అదానీ అనుబంధం మన దేశ ప్రతిష్టను దెబ్బ తీస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శలు గుప్పించారు. అదానీ, మణిపూర్ అంశాలపై ప్రధాని మౌనంపై దేశవ్యాప్త నిరసనలకు ఏఐసీసీ పిలుపునిచ్చిన నేపథ్యంలో హైదరాబాద్‌లో తెలంగాణ కాంగ్రెస్ నేతలు ర్యాలీ చేపట్టారు. నెక్లెస్ రోడ్డులోని ఇందిరా గాంధీ విగ్రహం నుంచి రాజ్‌భవన్‌కు ర్యాలీగా కాంగ్రెస్ నేతలు వెళ్లారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. దేశంలో వ్యాపారం చేయాలంటే లంచం ఇచ్చే పరిస్థితిని తెచ్చారని మండిపడ్డారు. అదానీ, ప్రధాని - మిగతా3లో



## నా వ్యాఖ్యలను కాంగ్రెస్ వక్రీకరించింది

- కేంద్ర హెూం మంత్రి అమిత్‌షా
- కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్ వ్యతిరేకి
- వీరసావర్కర్‌ను అవమానించినదీ, ఎమర్జెన్సీ విధించినదీ కాంగ్రెస్ పార్టీయే
- రాజ్యాంగ విలువలన్నింటినీ వాళ్లు కాలరాసారు
- తొలుత జనసంఘ్, ఆ తర్వాత భారతీయ జనతా పార్టీ ఎప్పుడూ అంబేద్కర్ సిద్ధాంతాలను అనుసరిస్తూనే ఉన్నాయి



## ఎస్సీ, ఎస్టీలను కాంగ్రెస్ అవమానిస్తోంది

- కాంగ్రెస్‌కు గట్టి కౌంటరిచ్చిన ప్రధాని మోదీ
- అంబేద్కర్ వారసత్వాన్ని తుడిచిపెట్టడానికి కాంగ్రెస్ ప్రయత్నం
- షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలను కించపరిచేందుకు కాంగ్రెస్ ఎలాంటి విధివిధానాలను ఆచరిస్తోందో ప్రజలు చూస్తూనే ఉన్నారు
- 'కాంగ్రెస్ పార్టీ, దాని కుళ్లిన పర్యావరణ వ్యవస్థ రాజ్యాంగ నిర్మాతైన బీఆర్ అంబేద్కర్‌ను అవమానించడాన్ని ద్వేషపూరిత అబద్ధాలు దాచగలవని భావిస్తే.. వారంతా పొరపాటుపడినట్టే

# ధరణి స్థానంలో భూభారతి



- 'ధరణి పోర్టల్‌లో ఆస్తుల వివరాలు తెలుసుకునే పరిస్థితి లేదు
- కానీ భూ భారతిలో వివరాలు అన్నీ ఉంచుతాం'
- శాసనసభలో భూభారతి బిల్లు
- ప్రవేశ పెట్టిన రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి
- ధరణి పోర్టల్‌తో కొత్త సమస్యలు తలెత్తాయ్

హైదరాబాద్

శాసనసభలో భూభారతి బిల్లును రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా భూభారతి బిల్లుకు సంబంధించిన ముఖ్యాంశాలను పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సభకు వివరించారు. ఈ సందర్భంగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి స్థానంలో భూభారతిని తీసుకొస్తున్నాం. బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు లిఖితపూర్వకంగా సూచించిన అంశాలను పొందుపరిచాం. ముసాయిదా బిల్లును 40 రోజులు వెబ్‌సైట్‌లో ఉంచాం. ఎమ్మెల్యేలు, మేధావులు ఇచ్చిన అంశాలను డ్రాఫ్ట్‌లో పెట్టాం. - మిగతా3లో



## జేపీసీలో ప్రియాంకాగాంధీ!

- 'వన్ నేషన్, వన్ ఎలక్షన్'బిల్లుపై ఏర్పాటు కాబోతున్న జాయింట్ పార్లమెంటరీ కమిటీ
- ప్రియాంకాగాంధీతోపాటు మనీష్ తివారి, సుఖ్‌దేవ్ భగత్, రణదీప్ సుర్జేవాలాకు కూడా జేపీసీలో చోటు
- ఒకే దఫా ఎన్నికలు నిర్వహించాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ఒక బిల్లును పార్లమెంట్ ముందుకు తీసుకొచ్చింది

# సంక్రాంతి నుంచి మరో రెండు హామీలు

- చిన్నా, పెద్దా తేడా లేకుండా అందరూ ఆనందమయ క్షణాల్లో ఉంటారు
- అటువంటి సంక్రాంతి సంబరాలకు తెలంగాణ సర్కార్ సరికొత్త పథకాలతో సందడి చేయనుంది
- పేదల కుటుంబాల్లో కూడా ఆ సంబరాన్ని తెచ్చేందుకు పెద్ద ప్లాన్
- భూమి లేని పేదలకు ఆర్థిక చేయూత
- సంక్రాంతి పండుగ తర్వాత సుమారు 30 లక్షలకు పైగానే రేషన్ కార్డులను ప్రభుత్వం అందించనుంది



హైదరాబాద్

సంక్రాంతి వస్తోంది. సంబరాలు తెస్తోంది. ఎటు చూసినా గ్రామాలు సందడి సందడిగా కనిపిస్తాయి. చిన్నా, పెద్దా తేడా లేకుండా అందరూ ఆనందమయ క్షణాల్లో ఉంటారు. అటువంటి సంక్రాంతి సంబరాలకు తెలంగాణ సర్కార్ సరికొత్త పథకాలతో సందడి చేయనుంది. సంక్రాంతి అంటేనే సందడి.. సంబరం.. అందుకే సీఎం రేవంత్ రెడ్డి, పేదల కుటుంబాల్లో కూడా ఆ సంబరాన్ని తెచ్చేందుకు పెద్ద ప్లాన్ వేశారు.తెలంగాణ సర్కార్ ఏడాది పాలనలో ఏం చేసిందంటే.. చాలానే చేసిందంటున్నారు ప్రజలు. అందుకు ఉదాహరణే మొన్న జరిగిన ప్రజా విజయోత్సవాలు. ఏడాది కాలంలో మహిళలకు ఫ్రీ బస్, సుమారు 55 వేల ఉద్యోగాలు, రుణమాఫీ, గృహ జ్యోతి, రూ. 500 లకే గ్యాస్ సిలిండర్, గురుకులం విద్యార్థులకు మెనూ మార్పు, మూసీ - మిగతా3లో



## దమ్ముంటే ఫార్ములా ఈ-రేస్‌పై సభలో చర్చ పెట్టండి

- రేవంత్ రెడ్డికి కేటీఆర్ లేఖ
- ఫార్ములా ఈ-రేస్ వ్యవహారంపై అసెంబ్లీలో చర్చ జరపాలన్న సీఎం
- తెలంగాణకు మంచి జరగాలనే ఈ-రేసింగ్ నిర్వహించినట్లు వెల్లడి
- రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగా అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం

## ఆ పథకం తెచ్చి భూదందా చేశారు

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- బీఆర్ఎస్ హయాంలో ప్రభుత్వ భూములు పూర్తిగా ప్రైవేటు వ్యక్తుల పరం అయ్యాయి
- సుమారు రూ.1.50 లక్షల కోట్ల విలువైన భూములు చేతులు మారాయి
- ఓ వ్యక్తి గత రెండు, మూడేళ్లపాటు ప్రతి రోజూ ఇదే చేశారు
- పార్ట్-బి భూములన్నీ సక్రమం చేసుకున్నారు



హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రంలో ధరణి పేరుతో పెద్దఎత్తున భూ బదలాయింపు దందా జరిగిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో ప్రభుత్వ భూములు పూర్తిగా ప్రైవేటు వ్యక్తుల పరం అయ్యాయని భట్టి ధ్వజమెత్తారు. సుమారు రూ. 1.50 లక్షల కోట్ల విలువైన భూములు చేతులు మారాయని ఉపముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. అసలు ఈ భూ దందాతో పోల్చితే కాళేశ్వరం వ్యవహారం చిన్న విషయమని ఆయన చెప్పారు. ఓ వ్యక్తి గత రెండు, మూడేళ్లపాటు ప్రతి రోజూ ఇదే చేశారని, పార్ట్-బి భూములన్నీ సక్రమం చేసుకున్నారని భట్టి ఆరోపించారు. దీని మొత్తాన్ని ఫోరెన్సిక్ ఆడిట్ - మిగతా3లో

# ఎస్సీ, ఎస్టీలను కాంగ్రెస్ అవమానిస్తోంది

ఉప్పు–నిప్పులా ఉండే బీజేపీ, కాంగ్రెస్ మధ్య కొత్త వివాదం రాజుకుంది. అంబేద్కర్ కేంద్రంగా కొత్త రగడ మొదలైంది. నిన్న రాజ్యసభలో అమిత్ షా చేసిన వ్యాఖ్యలు, ఉభయసభల్లో దుమారం రేపాయి. అమిత్ షా వెంటనే క్షమాపణలు చెప్పాలంటూ విపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ తరుణంలో ప్రధాని నరేంద్ర మోదీ ట్విట్టర్ వేదికగా కాంగ్రెస్‌తో పాటు ప్రతిపక్షాల ఆరోపణలకు కౌంటర్ ఇచ్చారు. అంబేద్కర్ వారసత్వాన్ని తుడిచిపెట్టడానికి, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలను కించపరిచేందుకు కాంగ్రెస్ ఎలాంటి విధివిధానాలను ఆచరిస్తోందో ప్రజలు చూస్తూనే ఉన్నారని ప్రధాని మోదీ ధ్వజమెత్తారు. ట్విట్టర్ వేదికగా ఆరు అంశాలతో కూడిన థ్రెడ్‌ను ఆయన పోస్ట్ చేశారు. 'కాంగ్రెస్ పార్టీ, దాని కుళ్లిన పర్యావరణ వ్యవస్థ రాజ్యాంగ నిర్మాతైన బీఆర్ అంబేద్కర్‌ను అవమానించడాన్ని ద్వేషపూరిత అబద్దాలు దాచగలవని భావిస్తే.. వారంతా పొరపాటుపడినట్టేనని. భారతదేశ ప్రజలు ఓ రాజవంశం నాయకత్వంలోని పార్టీ ఎలాంటి విధివిధానాలను ఆచరిస్తోంది.? అంబేద్కర్ వారసత్వాన్ని తుడిచిపెట్టడానికి, ఎస్సీ, ఎస్టీలను అవమానపరిచేందుకు అవసరమైన ప్రతీ అవకాశాన్ని వదులుకోకపోవడాన్ని గమనిస్తున్నారని' ప్రధాని మోదీ పేర్కొన్నారు.



గత 10 ఏళ్లుగా తమ ప్రభుత్వం అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చేందుకు సర్వశక్తులు ఒడ్డిస్తోందని అన్నారు. రంగం ఏదైనా కూడా.. 25 కోట్ల మంది పేదరికాన్ని నిర్మూలించడమే కాకుండా.. SC/ST చట్టాన్ని సైతం బలోపేతం చేశామన్నారు. అంతేకాకుండా అంబేద్కర్‌తో అనుబంధం ఉన్న ఐదు ప్రసిద్ధ ప్రదేశాలను అభివృద్ధి చేసేందుకు తమ ప్రభుత్వం ఎంతగానో కృషి చేసిందన్నారు ప్రధాని మోదీ. దశాబ్దాలుగా చైత్య భూమికి సంబంధించిన భూమి సమస్య పెండింగ్‌లో ఉంది. తమ ప్రభుత్వం ఆ సమస్యను పరిష్కరించడమే కాకుండా.. తాను ఆ ప్రాంతంలో ప్రార్థనకు కూడా వెళ్లానని అన్నారు. అంబేద్కర్ తన చివరి సంవత్సరాల్లో గడిపిన అలీపూర్ రోడ్డును కూడా తామే అభివృద్ధి చేశామన్నారు. అలాగే లండన్‌లో అంబేద్కర్ నివసించిన ఇంటిని కూడా ఎన్డీఏ ప్రభుత్వం స్వాధీనం చేసుకుందని ప్రధాని మోదీ ట్విట్టర్‌లో తెలిపారు.

ఈ మధ్య అంబేద్కర్ అంబేద్కర్ అనడం కొందరికి ఫ్యాషన్ అయిందంటూ నిన్న రాజ్యసభలో అమిత్ షా వ్యాఖ్యానించారు. రాజ్యాంగంపై జరిగిన చర్చలో అమిత్ షా ఈ వ్యాఖ్యలు చేయగానే.. కాంగ్రెస్ సభ్యులు నిరసన వ్యక్తం చేశారు. అమిత్ షా వ్యాఖ్యలపై రాహుల్ మండిపడ్డారు. మనుస్మృతిని నమ్మేవాళ్లకు అంబేద్కర్‌తో నిస్సందేహంగా ఇబ్బందే అంటూ రాహుల్‌గాంధీ ట్వీట్ చేశారు. పార్లమెంటు ఆవరణలో కాంగ్రెస్‌తోపాటు, విపక్ష ఎంపీలు నిరసనలకు దిగారు. అమిత్ షా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. మిస్టర్ షా దళితుల చిహ్నాన్ని అవమానించారని కాంగ్రెస్, ఇతర ప్రతిపక్ష పార్టీల నాయకులు ఆరోపించారు. ఈరోజు పార్లమెంట్ సమావేశమైనప్పుడు ప్రతిపక్ష పార్టీల ఎంపీలు బీఆర్ అంబేద్కర్ ఫోటోలు పట్టుకుని నిరసన తెలిపారు. బిఆర్ అంబేద్కర్‌ను కాంగ్రెస్ ఎలా పక్కన పెట్టిందనే దానిపై షా చేసిన వ్యాఖ్యలను చూపని ఒక చిన్న వీడియో క్లిప్‌ను కాంగ్రెస్ ప్రసారం చేసిందని బిజెపి నాయకులు ఆరోపించగా, ప్రతిపక్ష నాయకులు అధికార పార్టీపై దాడిని పెంచారు మరియు హెూం మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

# పిల్లలు పుట్టకుండా మావోయిస్టుల ఆపరేషన్లు


**రాయ్‌పూర్ :** మావోయిస్టులను పూర్తిగా ఏరివేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గట్టిగా ప్రయత్నిస్తున్నాయి. ఈ నేపథ్యంలో వారిని జనజీవన స్రవంతిలోకి ఆహ్వానిస్తున్నాయి. వారికి జీవనోపాధి కల్పించేందుకు చర్యలు చేపడుతున్నాయి. ఆయుధాలను వదిలి అజ్ఞాతం వీడిలాని విజ్ఞప్తి చేస్తున్నాయి. అయినా అడవుల్లోనే ఉండి ఉద్యమం చేసేవారికి వార్నింగ్ ఇస్తున్నాయి. ఈ నేపథ్యంలో.. తాజాగా ఓ అంశం ఆసక్తికరం గా మారింది.కేంద్ర హోంమంత్రి అమిత్ షా జగదల్‌పుర్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా ఛత్తీస్‌గఢ్, ఒడిశా, మహారాష్ట్ర, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, అస్సాం రాష్ట్రాలకు చెందిన మాజీ మావోయిస్టులతో కాసేపు మాట్లాడారు. ఈ సమయంలో.. తెలంగాణకు చెందిన ఓ మాజీ మావోయిస్టు అమిత్ షాకు ఆసక్తికరమైన విషయం చెప్పారు.'సీనియర్ మావోయిస్టు నేతల ఆదేశాల మేరకు పెళ్లికి ముందు తాను పిల్లలు పుట్టకుండా ఆపరేషన్ చేయించుకోవాల్సి వచ్చింది. జనజీవన స్రవంతిలో కలిశాక తిరిగి దానికి విరుగుడు శస్త్రచికిత్స చేయించుకున్నా. ప్రస్తుతం ఓ బాబు ఉన్నాడు. పిల్లలు పుడితే ఉద్యమంపై అంతగా దృష్టిపెట్టరన్న ఉద్దేశంతో.. మావోయిస్టు నేతలు తమ దళ సభ్యులకు అలా ఆపరేషన్లు చేయిస్తుంటారు' అని మాజీ మావోయిస్టు అమిత్ షాకు చెప్పారు.మాజీ మావోయిస్టులతో మాట్లాడటం తనకు చాలా సంతోషంగా ఉందని అమిత్ షా వ్యాఖ్యానించారు. ఉద్యమాన్ని వీడి లొంగిపోయేలా మాజీ సహచరులకు సందేశం పంపించాలని వారికి సూచించారు. లేనిపక్షంలో భద్రతా బలగాల చేతుల్లో వారికి చావుదెబ్బ తప్పదని హెచ్చరించారు. 2026 మార్చి 31 నాటికి దేశం మావోయిస్టురహితంగా మారుతుందని.. అమిత్ షా స్పష్టం చేశారు.సామ్రాజ్యవాదులు, దేశ, విదేశీ కార్పొరేట్లు, దోపిడీ పాలకుల సొంత లాభాల కోసమే.. భారతదేశంలో



మావోయిస్టు పార్టీని నిర్మూలించే లక్ష్యంతో ఈ నరమేధం కొనసాగుతుందని.. ఆ పార్టీ దళ సభ్యులు ఆరోపిస్తున్నారు. కేంద్రంలోని బీజేపీ, తెలంగాణలో కాంగ్రెస్ పార్టీలు అధికారంలో ఉండి దేశ సంపదను, శ్రమను కారు చౌకగా అమ్మడానికి, దోపిడీ అనుకూల విధానాలు సరళం చేస్తున్నాయని ఆరోపిస్తున్నారు.దేశ వనరులను, శ్రమను కాపాడే లక్ష్యంతో మావోయిస్టు పార్టీ నాయకత్వంలో పీడిత ప్రజల వైపు పోరాడుతున్నామని మావోయిస్టు దళ సభ్యులు చెబుతున్నారు. ఈ ప్రజా పోరాటాలు వారి సొంత లాభాలకు అడ్డుగా మారడంతో.. మావోయిస్టు పార్టీని, పీడిత ప్రజలను నిర్మూలించాలని పథకం పన్నారని ఆరోపిస్తున్నారు. దోపిడీ వర్గాలు తమ ఆర్థిక సంక్షోభాలను, తమ మార్కెట్ విస్తరణను యుద్ధం ద్వారా పరిష్కరించుకోవాలనుకుంటారని ఫైర్ అవుతున్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఆపరేషన్ కగార్‌ను కొనసాగిస్తున్నాయని మావోయిస్టు పార్టీ నేతలు ఆరోపిస్తున్నారు. సామ్రాజ్యవాదులకు, కార్పొరేట్లకు దోచిపెట్టడంలో, మావోయిస్టు పార్టీని నిర్మూలించడంలో బీజేపీ, కాంగ్రెస్‌లు వేర్వేరు కాదంటున్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క మావోయిస్టు పార్టీని నిర్మూలిస్తామని.. కేంద్ర హోం మంత్రి అమిత్ షాను కలిసి సాయుధ బలగాల మద్దతుతో పాటు ఆర్థిక బలం కావాలన్నారని.. ఆనాటి నుంచి కాంగ్రెస్ మావోయిస్టు పార్టీపై నిర్బంధాన్ని పెంచిందని అంటున్నారు.

# ముసుగు తొలగింది..
# అమిత్‌షాపై టీఎంసీ ప్రివిలిజ్ నోటీస్

**న్యూఢిల్లీ:** దళితుల ఆరాధ్యదైవం డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌పై కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్‌షా చేసిన వ్యాఖ్యలపై పెను దుమారం రేగుతోంది. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ వారసత్వాన్ని, పార్లమెంటు గౌరవాన్ని దిగజార్చారంటూ అమిత్‌షాపై తృణమూల్ కాంగ్రెస్ ప్రివిలిజ్ నోటీసు ఇచ్చింది. 187వ నిబంధన కింద టీఎంసీ ఎంపీ డెరిక్ ఒబ్రెయిన్ రాజ్యసభలో ఈ నోటీసు ఇచ్చారు. భారత రాజ్యాంగం 75 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా రాజ్యసభలో మంగళవారం జరిగిన ప్రత్యేక చర్చలో అమిత్‌షా మాట్లాడుతూ, అంబేద్కర్ పేరు పదేపదే ప్రస్తావించడం విపక్షనేతలకు ఇప్పుడొక ఫ్యాషన్‌గా మారిందని అన్నారు. ఇన్నిసార్లు భగవంతుడి పేరు వల్లెవేస్తే వాళ్లకు స్వర్గంలో చోటు దొరుకుందని వ్యాఖ్యానించారు. "అంబేద్కర్ పేరు వందసార్లు వల్లెవేయండి.. కానీ ఆయన విషయంలో మీ సెంటిమెంట్లు ఏమిటో నేను చెప్పదలచుకున్నాను. జవహర్‌లాల్ నెహ్రూ సారథ్యంలోని



ప్రభుత్వంతో విభేదించడం వల్లే తొలి మంత్రివర్గం నుంచి అంబేద్కర్ రాజీనామా చేశారు" అని అన్నారు. కాగా, పార్లమెంటు శుక్రవారం సమావేశమైనప్పుడు అమిత్‌షా వ్యాఖ్యలు దళిత నేత అంబేద్కర్‌ను అవమానపరచేలా ఉన్నాయంటూ కాంగ్రెస్, విపక్ష పార్టీలు తీవ్ర నిరసన వ్యక్తం చేశాయి. అంబేద్కర్ ఫోటోలతో పార్లమెంటు ఆవరణలో నిరసన తెలిపారు. అమిత్‌షా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

**కాంగ్రెస్ పాపాల చిట్టా..**

అమిత్‌షా వ్యాఖ్యలు దుమారం రేగుతున్న నేపథ్యంలో అంబేద్కర్ విషయంలో కాంగ్రెస్ పార్టీ తీరును, పాపాల చిట్టాను వివరిస్తూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారు. "ఆయనను (అంబేద్కర్) రెండు సార్లు ఎన్నికల్లో ఓడించేందుకు పండిట్ నెహ్రూ ప్రచారం సాగించారు. భారతరత్న నిరాకరించారు. పార్లమెంటులో ఫోటో పెట్టేందుకు కూడా ఇష్టపడలేదు" అని మోదీ విమర్శించారు. అంబేద్కర్‌పై కొన్నేళ్ల పాటు కాంగ్రెస్ సాగించిన అరాచకాలు, అంబేద్కర్‌ను అవమానించిన తీరును ఇప్పుడు చెప్పే అబద్ధాలతో దాచలేరని, ఎస్సీ, ఎస్టీ వర్గాలను కించపరచేందుకు రాజవంశం నేతృత్వంలోని ఒక పార్టీ చేసిన ప్రయత్నాలు దేశ ప్రజలంతా చూశారని అన్నారు. అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చేందుకు తమ ప్రభుత్వం గత దశాబ్దకాలంగా అవిశ్రాంతంగా కృషి చేస్తోందని చెప్పారు.

# కిమ్ సైనికుల ముఖాలను రష్యా కాల్చేస్తోందన్న జెలెన్ స్కీ

**మృతదేహాలను గుర్తుపట్టకుండా ఉండేందుకేనని మండిపాటు**
**రష్యా కోసం ఉత్తర కొరియా జవాన్లు చనిపోతున్నారని వ్యాఖ్య**
**పుతిన్ మాత్రం వారి త్యాగాన్ని గౌరవించడంలేదని విమర్శలు**

రష్యా, ఉక్రెయిన్ యుద్ధంతో ఎలాంటి సంబంధంలేకున్నా నార్త్ కొరియా సైనికులు యుద్ధంలో పాల్గొంటున్నారని, తమ సైనికుల చేతిలో చాలామంది చనిపోయారని ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొదిమిర్ జెలెన్ స్కీ పేర్కొన్నారు. రష్యా కోసం యుద్ధం చేస్తూ చనిపోయిన నార్త్ కొరియా సైనికుల పట్ల పుతిన్ కనీస గౌరవం కూడా చూపడంలేదని మండిపడ్డారు. చనిపోయిన ఉత్తర కొరియా సైనికులను గుర్తుపట్టకుండా ఉండేందుకు మృతదేహాల ముఖాలను కాల్చేస్తున్నారని సంచలన ఆరోపణలు చేశారు. కుర్స్క్ రీజియన్‌లో మృతదేహాలను పాతిపెట్టడానికి ముందు రష్యా సైనికులు ఈ దుశ్చర్యకు పాల్పడుతున్నారని చెప్పారు. ఈమేరకు ట్విట్టర్ లో జెలెన్ స్కీ ఓ వీడియో పోస్టు చేశారు. ఆ వీడియోలో చనిపోయిన కొరియా సైనికుల ముఖాలను కాల్చినట్లు కనిపించింది. 'ఉక్రెయిన్ పైకి ఉత్తర కొరియా సైనికులను పంపిస్తున్న పుతిన్.. ఆ సైనికుల త్యాగాలను అవమానిస్తున్నా డు. ఉత్తర కొరియా సైనికుల మరణాలను దాచడానికి రష్యా అనాగరిక చర్యలకు పాల్పడుతోంది. ఇలాంటి పిచ్చితనాన్ని ఇకనైనా ఆపాలి. దీనికి శాంతి ప్రక్రియను ముందుకు తీసుకెళ్లడం ఒక్కటే మార్గం" అని జెలెన్ స్కీ చెప్పారు.



## నా వ్యాఖ్యలను కాంగ్రెస్ వక్రీకరించింది



**న్యూఢిల్లీ:** రాజ్యాంగంపై రాజ్యసభలో జరిగిన ప్రత్యేక చర్చలో బాబాసాహెబ్ అంబేద్కర్‌పై తాను మాట్లాడిన మాటలను కాంగ్రెస్ పార్టీ వక్రీకరించిందని కేంద్ర హెూం మంత్రి అమిత్‌షా అన్నారు. కాంగ్రెస్ వక్రీకరణలను తాను ఖండిస్తున్నట్టు బుధవారం నాడిక్కడ మీడియాతో మాట్లాడుతూ ఆయన చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్ వ్యతిరేకి అని, రిజర్వేషన్లు, రాజ్యాంగానికి వ్యతిరేకమని విమర్శలు గుప్పించారు. వీరసావర్కర్‌ను అవమానించినదీ, ఎమర్జెన్సీ విధించినదీ కాంగ్రెస్ పార్టీయేనని, రాజ్యాంగ విలువలన్నింటినీ వాళ్లు కాలరాసారని అన్నారు. "నా మాటలను వాళ్లు వక్రీకరించారు. ఇంతకుముందు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాటలను సైతం ఎడిట్ చేశారు. ఎన్నికలు జరుగుతున్నప్పుడు నా స్టేట్‌మెంట్లను ఎడిట్ చేశారు. ఈరోజు సైతం నా ప్రకటనను వక్రీకరిస్తూ ముందుకొచ్చారు. నేను మాట్లాడిన పూర్తి స్టేట్‌మెంట్‌ను పబ్లిక్ ముందుకు తీసుకురావాలని మీడియాను కోరుతున్నాను. అంబేద్కర్‌ను ఎన్నడూ విమర్శించని పార్టీకి చెందిన వాడిని నేను. తొలుత జనసంఘ్, ఆ తర్వాత భారతీయ జనతా పార్టీ ఎప్పుడూ అంబేద్కర్ సిద్ధాంతాలను అనుసరిస్తూనే ఉన్నాయి. భారతీయ జనతా పార్టీ ఎప్పుడు అధికారంలోకి వచ్చినా అంబేద్కర్ సిద్ధాంతాల వ్యాప్తి చేస్తూనే వచ్చాం. రిజర్వేషన్ల పటిష్టతకు బీజేపీ పాటుపడింది. ఈ విషయం కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేకు కూడా చెప్పదలచుకున్నాను. ఆయన రాహుల్ గాంధీ ఒత్తిడిలో చిక్కుకున్నారు" అని అమిత్‌షా అన్నారు. కాంగ్రెస్ పార్టీనే బీఆర్ అంబేద్కర్‌కు 'భారత రత్న' ఇవ్వకుండా, లోక్‌సభ ఎన్నికల్లో అంబేద్కర్ ఓటమికి చేయాల్సినదంతా చేసిందని ఆరోపించారు

## జేపీసీలో ప్రియాంకాగాంధీ..!



'వన్ నేషన్, వన్ ఎలక్షన్‌బిల్లుపై ఏర్పాటు కాబోతున్న జాయింట్ పార్లమెంటరీ కమిటీలో కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, వాయనాడ్ ఎంపీ ప్రియాంకా గాంధీ కి చోటు కల్పిస్తారని వార్తలు వినిపిస్తున్నాయి. ఏదైనా బిల్లును జేపీసీకి పంపినప్పుడు ఆ బిల్లుపై ప్రభుత్వం ఏర్పాటు చేసే జేపీసీలో ప్రతిపక్ష ఎంపీలకు కూడా చోటు కల్పిస్తారు. అయితే తమ పార్టీ తరఫున ఎవరిని జేపీసీలో సభ్యులుగా చేర్చాలనే విషయంలో ప్రతిపక్ష పార్టీలే తుది నిర్ణయం తీసుకుంటాయి. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ.. ప్రియాంకాగాంధీ వాద్రాను వన్ నేషన్, వన్ ఎలక్షన్ బిల్లుపై ఏర్పాటు కాబోయే జేపీసీలో సభ్యురాలిగా చేరుస్తారనే ప్రచారం జరుగుతోంది. ప్రియాంకాగాంధీతోపాటు మనీష్ తివారి, సుఖ్‌దేవ్ భగత్, రణ్‌దీప్ సుర్జేవాలాకు కూడా జేపీసీలో చోటు కల్పించనున్నట్లు తెలుస్తోంది. దేశమంతటా ఒకే దఫా ఎన్నికలు నిర్వహించాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ఒక బిల్లును పార్లమెంట్ ముందుకు తీసుకొచ్చింది. కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘ్‌వాల్ మంగళవారం బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టారు. అనంతరం బిల్లుపై సమగ్ర అధ్యయనం కోసం జేపీసీకి పంపాలని ప్రతిపాదించారు. ఈ ప్రతిపాదనపై లోక్‌సభ ఓటింగ్ నిర్వహించి జేపీసీకి పంపాలని నిర్ణయించారు.

## రూ.22,280 కోట్ల విలువైన మాల్యా, చోక్సీ ప్రాపర్టీలు సీజ్




**న్యూఢిల్లీ:** ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ తన విచారణలో భాగంగా అనేక కేసులకు సంబంధించిన ప్రాపర్టీలను సీజ్ చేసి అటాచ్ చేసింది. ఆర్థిక నేరాలకు లింకున్న ఆ ప్రాపర్టీలను స్వాధీనం చేసుకున్నారు. లోక్‌సభలో ఓ ప్రశ్నకు కేంద్ర మంత్రి సీతారామన్ బదులిస్తూ.. విజయవంతంగా ఈడీ సుమారు 22,280 కోట్ల విలువైన ప్రాపర్టీలను సీజ్ చేసినట్లు చెప్పారు. దీంట్లో విజయ్ మాల్యాకు చెందిన 14,131.6 కోట్లు ఆస్తి ఉన్నట్లు తెలిపారు. ఇక నీరవ్ మోదీ కేసులో 1,052.5 కోట్ల ఆస్తుల్ని బ్యాంకులు జప్తు చేసుకున్నట్లు చెప్పారు. నేషనల్ స్పాట్ ఎక్స్‌చేంజ్ స్కామ్‌లో 17.47 కోట్లు బ్యాంకులు సీజ్ చేశాయన్నారు. ఎస్ఆర్ఎస్ గ్రూపుకు చెందిన 20.15 కోట్లు, రోజ్ వాలీ గ్రూపుకు చెందిన 19.40 కోట్లు, సూర్య ఫార్మసీకి చెందిన 185.13 కోట్లు, నౌషేరా షేక్ గ్రూపుకు చెందిన 226 కోట్లు, నాయుడు అమృతేశ్ రెడ్డికి చెందిన 12.73 కోట్ల ప్రాపర్టీలను బ్యాంకులు స్వాధీనం చేసుకున్నాయి. మోహుల్ చోక్సీకి చెందిన 2,565.90 కోట్ల విలువైన ప్రాపర్టీలను బ్యాంకులు స్వాధీనం చేసుకున్నట్లు మంత్రి వెల్లడించారు.

## కేంద్ర మంత్రి ప్రయాణిస్తున్న విమానం దారి మళ్లింపు.. ఎందుకంటే?



**అమరావతి :** కేంద్ర రక్షణ సహాయ మంత్రి సంజయ్‌సేథ్ ప్రయాణిస్తున్న విమానానికి వాతావరణం అనుకూలించక పోవడంతో ముందు జాగ్రత్తగా విమానాన్ని హైదరాబాద్‌కు దారి మళ్లించారు. నౌకాదళం హైడ్రో గ్రాఫిక్ సర్వేల కోసం ఉద్దేశించిన ఐఎన్ఎస్ నిర్దేశక్ నౌకను విశాఖ నావెల్ డాక్ యార్డ్?లో ఉదయం జరగనున్న కార్యక్రమానికి జాతికి అంకితం చేసే కార్యక్రమానికి ఆయన విమానాశ్రయంలో బయలు దేరారు. విమానంలో సాంకేతిక లోపం ఏర్పడడంతో విమానాన్ని దారి మళ్లించడంతో కార్యక్రమాన్ని మధ్యాహ్నానికి వాయిదా వేశారు. కోల్?కత్తాలోని జీఆర్ఎస్ఈలో దేశీయంగా 80 శాతం పరికరాలతో ఐఎన్ఎస్ నిర్దేశక్ నౌక నిర్మాణం జరిగింది. 110 మీటర్ల పొడవు, 3800 టన్నుల బరువైన ఈ నౌకను రెండు ఇంజిన్లతో రూపకల్పన చేశారు. అత్యాధునిక హైడ్రో గ్రాఫిక్ ఓషనో గ్రాఫిక్ సర్వే పరికరాలతో ఈ నిర్దేశక్?ను తీర్చిదిద్దారు. హైడ్రోగ్రాఫిక్ సర్వేలకు సంబంధించిన రెండో నౌక ఇదే కావడం గమనార్హం . గతంలో 32 ఏళ్ల పాటు భారత నౌకాదళంలో సేవలందించి 2014లో వీడ్కోలు తీసుకున్న నిర్దేశక్ స్థానంలో ఈ కొత్త నౌక రూపుదిద్దుకుంది. 25 రోజుల పాటు నిరంతరాయంగా 18 నాట్ల గరిష్ట వేగంతో ప్రయాణించడం ఈ నౌక ప్రత్యేకత అని నౌక అధికారులు తెలిపారు.

# ఆ ఇద్దరు కలిసి దేశ పరువు తీశారు

-మొదటిపేజీ తరువాయి

కలిసి దేశ పరువు తీశారని విమర్శించారు. జేపీసీ వేయాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తోందన్నారు. అదానీ విషయంలో ప్రధానిని అడిగినా, కడిగినా కనీసం మాట్లాడడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

దేశ పరువు మంటకలిపిన అదానీపై విచారణ జరపాలని రేవంత్ డిమాండ్ చేశారు. భారత వ్యాపార సంస్థలు అవినీతిలో కూరుకుపోయాయని ఆరోపించారు. అదానీ సంస్థలు అమెరికాలో లంచాలు ఇవ్వజూపాయని... చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఎఫ్బీఐ నివేదించడంతో అమెరికా ప్రభుత్వం చర్యలకు పూనుకుందని చెప్పారు. అదానీ అవినీతిపై చర్చించేందుకు, జేపీసీ వేసేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా లేదని... అలా చేస్తే అదానీ జైలుకు వెళ్లడం ఖాయమని రేవంత్ అన్నారు. అరెస్టుల నుంచి తప్పించుకోవడానికి బీజేపీకి బీఆర్ఎస్ నేతలు లొంగిపోయారని... అందుకే అదానీకి వ్యతిరేకంగా మాట్లాడటం లేదని విమర్శించారు. అదానీ అవినీతిపై జేపీసీ కోసం సభలో ఏకగ్రీవ తీర్మానం చేద్దామని అన్నారు.




**ప్రజల వైపా.. వారి వైపా..**

తమ డిమాండ్ కోసం నిరసన తెలపడం, చట్ట సభలను స్తంభించడం చేస్తామన్నారు. ఎన్ని నిరసనలు చేసినా మోదీ దిగిరావడం లేదన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రిగా రాజ్ భవన్ ముట్టడి కార్యక్రమంలో పాల్గొనాల్సి వచ్చిందన్నారు. దేశం కోసం రోడెక్కుతామని.. చట్ట సభల్లో నిరసన తెలియచేస్తామని స్పష్టం చేశారు. "బీఆర్ఎస్ సన్నాసులు ముఖ్యమంత్రి నిరసన ఎలా చేస్తారు అని అంటున్నారు. నేను చేయను. మీరు చేయండి. అదానీ విషయంలో కేసీఆర్ స్టాండ్ ఏంటో చెప్పాలి. బీజేపీ పెద్దల కాళ్ళు మొక్కి అరెస్టును తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు. ప్రజల వైపా? అదానీ ప్రధాని వైపా కేసీఆర్, కేటీఆర్, హరీష్, కవిత చెప్పాలి. అదానీకి వ్యతిరేకంగా మాట్లాడితే మోదీ జైల్లో వేస్తారని కేసీఆర్ కుటుంబం భయపడుతోంది"అంటూ వ్యాఖ్యలు చేశారు.

**అందుకే రోడ్లపైకి వచ్చాం...**

త్వరలో రాష్ట్రపతి భవన్ కూడా ముట్టడిస్తామన్నారు. అదానీ విషయంలో వైఖరి ఏంటో రేపు పొద్దున్న వరకు కేసీఆర్ చెప్పాలని డిమాండ్ చేశారు. అదానీ విషయంలో బీఆర్ఎస్ రాజ్యసభ సభ్యులు రాజ్యసభ చైర్మన్‌కు లేఖ రాయాలన్నారు. ప్రజాకోర్టులో ప్రధానిని శిక్షించేదాక కాంగ్రెస్ పార్టీ కొట్లాడుతుందని.. ప్రధాని పట్టించుకోవడం లేదనే రోడ్లపైకి రావాల్సి వచ్చింది అంటూ సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు.

**పోటాపోటీ నిరసనలు...**

మరోవైపు రాజ్‌భవన్ వద్ద కాంగ్రెస్ ఆందోళన చేస్తుండగా.. అసెంబ్లీ వద్ద బీఆర్ఎస్ నిరసనకు దిగింది. అదానీ విషయంలో కేసీఆర్ స్టాండ్ చెప్పాలని సీఎం రేవంత్ రెడ్డి డిమాండ్ చేయగా... అదే సమయంలో అసెంబ్లీలో బీఆర్ఎస్ నిరసన చేపట్టింది. అదాని రేవంత్ భాయ్ భాయ్ అంటూ నినాదాలు చేశారు. ప్రధాని, రేవంత్ రెడ్డి కలిసిన ఫోటోలు ప్రదర్శిస్తూ అసెంబ్లీ లాబీల నుంచి మీడియా పాయింట్ వరకు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ర్యాలీగా వెళ్లారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పోటాపోటీ నిరసనలతో తెలంగాణ రాజకీయం వేడెక్కింది.

# దమ్ముంటే ఫార్ములా ఈ-రేస్‌పై సభలో చర్చ పెట్టండి

**హైదరాబాద్ :** దమ్ముంటే ఫార్ములా - ఈ రేస్ అంశంపై శాసనసభలో చర్చ పెట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ విసిరారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు. ఫార్ములా-ఈ రేస్ వ్యవహారంలో మీ ప్రభుత్వం కొన్ని నెలలుగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం మీద, ముఖ్యంగా నా మీద అనేక నిరాధార అరోపణలు చేస్తున్నది. ఇదే విషయం మీద ఈ వారం మీ ఆధ్వర్యంలో జరిగిన క్యాబినెట్ సమావేశంలో గంటన్నర సేపు చర్చ కూడా జరిగినట్టు వార్తా కథనాలు వచ్చాయి. ఇదే అంశం మీద కేసులు నమోదు చేస్తామని, గవర్నర్ ఆమోదం వచ్చిందని రకరకాల లీకులు ముఖ్యమంత్రి కార్యాలయం నుండి మీడియాకు ఇస్తున్నారు. ఈ అంశం మీద నాలుగు గోడల మధ్య చర్చ కన్నా రాష్ట్ర శాసన సభలో నాలుగు కోట్ల మంది ప్రజల ముందు చర్చ జరిగితే నిజానిజాలు ఏమిటో అందరికీ తెలుస్తాయని కేటీఆర్ తన లేఖలో పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రానికి, హైదరాబాద్ నగరానికి మంచి జరగాలనే సదుద్దేశంతో గత ప్రభుత్వం ఫార్ములా-ఈ రేస్ నిర్వాహకులతో ఒక ఒప్పందం చేసుకున్నది. 2023లో విజయవంతంగా రేస్ జరిగి అన్ని వర్గాల మన్ననలు అందుకున్నది. ఈ రేస్ వల్ల రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు సుమారు రూ.700 కోట్ల రూపాయల లబ్ది చేకూరింది అని నీల్సన్ సంస్థ నివేదిక స్పష్టం చేసింది.



2024లో మరో దఫా రేస్ జరగవలసి ఉండగా మీ ప్రభుత్వం వచ్చిన వెంటనే దాన్ని ఏకపక్షంగా రద్దు చేయడం జరిగింది. అప్పటి నుండి రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగా ఈ రేస్ గురించి అనేక అవాస్తవాలను మీడియా ద్వారా ప్రచారం చేసి, ఇందులో ఏదో జరిగింది అనే అపోహలు సృష్టించే ప్రయత్నం మీ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నది అని కేటీఆర్ మండిపడ్డారు.

రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే రేస్ గురించి అనేక అవాస్తవాలను మీడియా ద్వారా ప్రచారం చేసి... ఏదో జరిగిందనే అపోహలు సృష్టించే ప్రయత్నం చేస్తోందన్నారు. ఫార్ములా ఈ-రేస్ పూర్తిగా పారదర్శకంగానే జరిగిందని తెలిపారు. ఈ విషయమై రాష్ట్ర ప్రజలకు నిజానిజాలు తెలుసుకునే హక్కు ఉందని, శాసనసభలో చర్చకు పెట్టాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ అంశంపై సభలో చర్చ జరగాలని కోరుతూ తమ పార్టీ ఎమ్మెల్యేలు స్పీకర్‌కు లేఖ కూడా ఇచ్చారని సీఎంకు రాసిన లేఖలో కేటీఆర్ పేర్కొన్నారు. నిజానికి ఫార్ములా-ఈ రేస్ ఒప్పందం అంతా పారదర్శకంగా జరిగింది. రేస్ నిర్వాహకులకు చెల్లింపులు కూడా పారదర్శకంగానే జరిగాయి అని ఇదివరకే నేను వివరంగా చెప్పడం జరిగింది. అయినా మీ ప్రభుత్వం మాత్రం దుష్ప్రచారం మానడం లేదు. రాష్ట్ర ప్రజలకు నిజాలేమిటో తెలుసుకునే హక్కు ఉన్నది. కనుక మీరు శాసనసభలో ఈ అంశంపై చర్చ పెట్టాలని నేను డిమాండ్ చేస్తున్నాను. అన్ని విషయాలు సవివరంగా రాష్ట్ర ప్రజలకు శాసన సభ వేదికగా చెబుదాం. శాసన సభ సెషన్ జరుగుతున్నది కనుక మీకు అనుకూలమైన రోజే ఈ చర్చను పెట్టండి. మరోసారి చెబుతున్నాను. ఫార్ములా-ఈ అంశంలో ఎలాంటి అవకతవకలు కానీ, అవినీతి కానీ జరగలేదు. రాష్ట్రానికి, హైదరాబాద్ నగరానికి మంచి చేసే ఈ రేస్‌ను కేవలం మీ రాజకీయ కక్ష సాధింపు చర్యలకు బలి చేశారు. దీనిపైన శాసనసభలో సవివరమైన చర్చ జరిగితే నిజానిజాలేమిటో నిగ్గుతేలుతాయని కేటీఆర్ పేర్కొన్నారు.

# సంక్రాంతి నుంచి మరో రెండు హామీలు

-మొదటిపేజీ తరువాయి

ప్రక్షాళన, ఇందిరమ్మ గృహాలు, రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం, సింగరేణి కార్మికులకు బోనస్ ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో పథకాలకు శ్రీకారం చుట్టారు. సంక్రాంతికి తెలంగాణ ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా వినూత్న పథకాలను ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది. అందులో ప్రధానంగా భూమి లేని పేదలకు ఆర్థిక చేయూత అందించేందుకు సీఎం రేవంత్ సర్కార్, దేశంలో ఎక్కడా లేని విధంగా సరికొత్త పథకానికి శ్రీకారం చుట్టింది. భూమి ఉంటే సాగుతో ఆదాయం అందుతుంది. అదే లేని వారి పరిస్థితి ఎట్లా అంటూ ఆలోచించిన ప్రభుత్వం, వారికి ఏడాదికి రూ. 12 వేలు అందించేందుకు సిద్దమవుతోంది. డిసెంబర్ 28న ఈ పథకానికి తొలి ఆడగు పడనుంది.అలాగే ఏ పథకం వర్తించాలన్నా రేషన్ కార్డు అవసరం. అర్హత ఉండి రేషన్ కార్డు లేని ఎన్నో కుటుంబాలు ఉన్నాయి. ప్రభుత్వాలు మారినా ఇటువంటి వారికి మాత్రం రేషన్ కార్డు లేదన్నది వాస్తవం. అందుకే సంక్రాంతి పండుగ తర్వాత సుమారు 30 లక్షలకు పైగానే రేషన్ కార్డులను ప్రభుత్వం అందించనుంది. దీనితో ఎన్నో పేద కుటుంబాలకు మేలు జరగనుంది. ఇటీవల నిర్వహించిన కుటుంబ సర్వే ద్వారా, రేషన్ కార్డు లేకుండా ఇబ్బందులకు గురవుతున్న వారి పరిస్థితి ప్రభుత్వం దృష్టికి వచ్చింది. అందుకే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.అంతేకాదు సంక్రాంతి అంటేనే పాడిపంటల పండుగని కూడా చెబుతారు. అటువంటి పండుగకు రైతన్నలలో చిరునవ్వులు చిందించేందుకు సీఎం రేవంత్ రెడ్డి, రైతు బంధు పథకాన్ని ప్రవేశపెట్టనున్నారు. ఏడాదిలో రూ. 2 లక్షల వరకు రుణమాఫీ చేసిన ప్రభుత్వం, రైతు బంధు కూడా విడుదల చేయడం రైతన్నలకు అసలు సంక్రాంతి అంటే ఇదే అనే తరహాలో పథకం వరంగా మారనుంది.ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. మాటలు కాదు పాలన చేతల్లో చూపిస్తామంటూ ప్రకటించారు. గత పాలకులు దోచుకున్నారు.. దాచుకున్నారు. కానీ ఇందిరమ్మ రాజ్యంలో వాటికి చోటు లేదు. ప్రజా సంక్షేమమే మా ధ్యేయమంటూ సీఎం చెప్పారు. సేమ్ టు సేమ్ అలాగే సీఎం రేవంత్ రెడ్డి, ప్రజా పాలనకు కట్టుబడి సంక్రాంతికి వరాల జల్లు కురిపిస్తుండడంపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# సిరిసిల్ల కార్మికులకు పొంగల్ సందడి

**కరీంనగర్ :** వస్త్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న సిరిసిల్ల నేతన్నలకు ఉపాధి దొరికింది. సాంచల్ బంద్ అయి ఉపాధి కరువై ఆర్థిక ఇబ్బందులతో సతమతం అవుతున్న నేతన్నకు తమిళనాడు బాసటగా నిలిచింది. పొంగల్ చీరల ఆర్డర్ ఇచ్చి నేతన్నకు చేతినిండా పని కల్పించింది. వస్త్ర పరిశ్రమ నిలయమైన సిరిసిల్ల సాంచల చప్పుడుతో సందడిగా మారింది.ఏడాది కాలం ఉపాది లేమితో సిరిసిల్ల నేత కార్మికులు కొట్టుమిట్టాడుతున్నారు. వారికి కాస్త ఊరటనిచ్చేలా తమిళనాడు ప్రభుత్వం భారీ ఆర్డర్ ఇచ్చింది. వచ్చే నెల జనవరి లో జరిగే పొంగల్ పండుగను తమిళ ప్రజలు వైభవంగా జరుపుకుంటారు. అక్కడి ప్రభుత్వం మహిళలకు పొంగల్ కానుకగా చీరలను అందజేయనుంది. అందుకు కావాల్సిన చీరల ఆర్డర్ ను తమిళ ప్రభుత్వం సిరిసిల్ల నేతన్నలకు ఇచ్చింది. దీంతో నేతన్నలకు చేతినిండా పని దొరికింది. తమిళనాడు చీరల ఆర్డర్ తో సిరిసిల్ల నేతన్నల ఇంటా ముందస్తు సంక్రాంతి శోభ సంతరించుకుంది.తమిళనాడు ప్రభుత్వం ప్రతి సంవత్సరం సంక్రాంతి (పొంగల్) పండుగకు పేదలకు చీరలను పంపిణీ చేస్తుంది. ఈసారి 3.12 కోట్ల చీరలు, పంచెల ఉత్పత్తికి రూ.485.25 కోట్లు కేటాయించింది. అందులో1.56 కోట్ల చీరలు ఉన్నాయి. ఇవి తమిళనాడు లోని తిరుపూర్,



కోయంబత్తూర్, సేలం, ఈరోడ్ ప్రాంతాల్లోని మరమగ్గాలకు ఆర్డర్లు ఇవ్వగా.. సమయం తక్కువగా ఉండడంతో పండుగకు సకాలంలో చీరలు కావాలని టెండర్ల ద్వారా సిరిసిల్ల కు ఆర్డర్లు ఇచ్చారు. 11 లక్షల మీటర్ల చీరల బట్ట ఉత్పత్తి అర్డర్లు (సుమారు 2 లక్షల చీరలు) రావడంతో నేత కార్మికులకు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. తమిళనాడు చీరలు ఉత్పత్తి చేయడం ద్వారా నెల రోజులపాటు కార్మికులకు ఉపాధి లభిస్తుందని సంతోషం వ్యక్తం చేస్తున్నారు. తమిళనాడు తరహాలో తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని నేతన్నలను ఆదుకోవాలని కోరుతున్నారు. ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా కోటి 30 లక్షల చీరెలు ఆర్డర్లు ఇచ్చి ఆదుకోవాలని పాలిస్టర్ బట్ట తయారు చేస్తే కనీస గిట్టు బాటు కావడం లేదని ప్రభుత్వమే కార్మికులను ఆదుకోవాలని కోరుతున్నారు. తమిళనాడు ప్రభుత్వానికి అవసరమైన చీరల ఉత్పత్తితో సిరిసిల్లతోపాటు చుట్టుపక్కల గ్రామాల్లో చీరల సందడి నెలకొంది. సిరిసిల్లతోపాటు చంద్రంపేట, తంగళ్ళపల్లి, రాజీవ్ నగర్, గంగాధర మండలం గర్షకుర్తి ప్రాంతాల్లో తమిళనాడు చీరల ఉత్పత్తి చేస్తూ నేతన్నలు ఉపాధి పొందుతున్నారు. ఒక్క మీటరు బట్ట నేసి ఇస్తే రూ.6 ఇస్తున్నారు. అదే లేబర్ కు ప్రతీ మీటరుకు రూ.2.50 చెలిస్తారు. సాంచాలపై ఉత్పత్తి చేసిన బట్ట ఆధారంగా ఆసామికి, కార్మికుడికి కూలి లభిస్తుంది.సిరిసిల్లలో గతంలో తెల్లని పాలిస్టర్ బట్టను మాత్రమే ఉత్పత్తి చేసే నేత కార్మికులు పవర్ లూమ్స్ పై టెక్నాలజీ జోడించి వివిధ డిజైన్ లో బతుకమ్మ చీరలను ఉత్పత్తి చేసే స్థాయికి ఎదిగారు. మగ్గాలకు జకార్డ్, దాబీలను అమర్చుకొని కొంగు, చీరల బార్డర్, అంచుల్లో రకరకాల పలు రంగులను కలిపి అందమైన చీరలు నేశారు. దీంతో ఇప్పుడు సిరిసిల్ల వస్త్రానికి నవ్యత, నాణ్యత అదనుపు ఆకర్షణగా నిలుస్తున్నాయి. త్వరలో మహిళా సంఘాల కు చీరలు పంపిణీ చేస్తామని తెలిపిన తెలంగాణ ప్రభుత్వం సిరిసిల్లలోనే ఆ చీరలను నేయించే సన్నాహాలు జరుగుతున్నాయి.

## ఆ పథకం తెచ్చి భూదందా చేశారు



-మొదటిపేజీ తరువాయి

చేయబోతున్నట్లు ఉపముఖ్యమంత్రి తెలిపారు. హైదరాబాద్ పరిధిలోనే ఇలాంటి భూములు సుమారు 15 వేల ఎకరాలు ఉంటాయని అంచనా వేస్తున్నమని, అంత కంటే ఎక్కువగానే ఉండే అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు. పార్ట్-బిలో భూమి అనుకున్న వారి పేరు మీద రిజిస్ట్రేషన్ చేశారని, ఆ తర్వాత వారు ఇంకొకరి పేరు మీద మ్యూటేషన్ చేశారని, ఇలా పెద్ద దందా జరిగిందని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ భూముల గురించి అడిగేవారు లేరని.. ఇనాం, ఎండోన్మెంట్, వక్ఫ్, అవెక్యు భూములన్నీ లూటీ చేశారని డిప్యూటీ సీఎం భట్టి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ భూముల యజమానులు దేశంలో లేరని, వారంతా పాకిస్థాన్ వెళ్లారని, ఎవ్వరూ అబ్జెక్షన్ చెప్పకపోవడంతో అధికారులు సైతం సహకరించారని భట్టి ఆరోపించారు. ధరణి వల్ల అక్రమంగా రిజిస్ట్రేషన్ అయిన భూమి ముగ్గురు, నలుగురు వ్యక్తుల మీద బదలాయింపు అయిందని ఆయన చెప్పారు. అదంతా ఇప్పుడు వాళ్ల హక్కు అయ్యిందని, ప్రభుత్వం ఎన్‌వోసీ ఇచ్చింది కాబట్టి భూమి వాళ్లదేనని చెప్పారు. ఫోరెన్సిక్ ఆడిట్‌లో అన్ని నిజాలూ నిగ్గ తేలుస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్కమార్క చెప్పారు.

## అసెంబ్లీ బయట డ్రంకెన్ డ్రైవ్ టెస్టులు పెట్టాలి..

## హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు

**హైదరాబాద్ :** గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై తీవ్ర ఆరోపణలు చేసిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. అసెంబ్లీలోకి వచ్చే సభ్యులకు డ్రంకెన్ డ్రైవ్ టెస్టులు నిర్వహించాలని హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. మామ చాటు అల్లుడిగా రూ. పదివేల కోట్లు దోచుకున్న దొంగ హరీష్ రావు అని.. ఆ అవినీతిని మేము నిరూపిస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ఈ వ్యాఖ్యలపై హరీశ్‌రావు ఘాటుగా స్పందించారు. సభ్యులపై ఆరోపణలు చేయొద్దని శాసనసభా వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు రూలింగ్ బుక్ చూపించి చెప్పారని హరీశ్‌రావు గుర్తు చేశారు. సుద్దులు మాకు చెప్పడం కాదు వారి సహచర మంత్రికి కూడా చెప్పాలి.. వెంకట్ రెడ్డి కమీషన్ లిస్టు చదవమంటే నేను చదువుతాను అని హరీశ్‌రావు పేర్కొన్నారు. కొంతమంది సభ్యులు డ్రింక్ చేసి సభకు వస్తున్నారని, సభలోకి వచ్చి ఏం మాట్లాడుతున్నారో వారికే తెలియడం లేదని అన్నారు. అసెంబ్లీ బయట డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు పెట్టాలని హరీష్ రావు సూచించారు




## ధరణి స్థానంలో భూభారతి



-మొదటిపేజీ తరువాయి

రాష్ట్రంలోని 33 కలెక్టరేట్లలో ఒక రోజు చర్చ కూడా నిర్వహించాం. 18 రాష్ట్రాల్లో ఆర్ఓఆర్ చట్టాలను పరిశీలించి భూభారతి తీసుకొచ్చాం. ప్రతి గ్రామానికి ఓ రెవెన్యూ అధికారిని నియమిస్తాం. భూ వివాదాలపై అప్పీల్‌కు ట్రైబ్యునల్ ఏర్పాటు చేస్తాం. అనుభవదారుల కాలాన్ని కూడా ఈ కొత్త బిల్లులో పొందుపరిచాం. 33 మాడ్యూల్స్‌తో ఉన్నదాన్ని 6 మాడ్యూల్స్‌తో పునఃప్రక్షాళన చేస్తున్నాం అని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శాసనసభలో భూభారతి బిల్లును మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రవేశ పెట్టారు. రాష్ట్రంలో ఉన్న భూ సమస్యల పరిష్కృతం కోసం ఈ బిల్లును తీసుకువచ్చామని తెలిపారు. బిల్లును ప్రవేశపెడుతూ, ఈరోజు చరిత్రాత్మక, రాష్ట్ర ప్రగతికి బాటలు వేసే రోజన్నారు. భూమి పేదరికాన్ని దూరం చేసి ఆత్మగౌరవంతో జీవించేలా చేస్తుందని, గ్రామాల్లో భూమి ప్రధాన జీవనాధారం అని మంత్రి పేర్కొన్నారు. కష్టజీవులను కంటికి రెప్పలా చూసుకునే బాధ్యత ప్రభుత్వాలదని వివరించారు. 1971లో తెచ్చిన ఆర్‌వోఆర్ చట్టం 49 ఏళ్లపాటు మనుగడలో ఉందని చెప్పారు. కాంగ్రెస్ అంటేనే ప్రజలకు భద్రత, భరోసా అని అన్నారు. ఇందిరమ్మను ఇప్పటికీ ప్రజలు గుండెల్లో పెట్టుకుని చూస్తున్నారని తెలిపారు. గతంలో తెచ్చిన ధరణి పోర్టల్‌తో కొత్త సమస్యలు తలెత్తాయని ఆరోపించారు. "కొత్త చట్టంలో భూదార్ అంశాన్ని చేర్చాం. ప్రతి రైతుకు భూదార్ కోడ్ అంశంపై కొత్త చట్టంలో ఉంది. గతంలో ప్రతి గ్రామంలో జమాబందీ జరిగేది. గతంలో 23 వేల మంది వీఆర్‌వోలు ఉండేవారు. ఒక్క కలం పోటుతో వీఆర్‌వో వ్యవస్థను రూపుమాపారు. గత ప్రభుత్వ హయాంలో రెవెన్యూ వ్యవస్థను కుప్పకూల్చారు. ఏటా జమాబందీ చేపట్టే అంశాన్ని కొత్త చట్టంలో పొందుపరిచాం. ల్యాండ్ ట్రైబ్యునల్ పునర్నిర్మాణంపై కొత్త చట్టంలో ఉంది. సీసీఎల్ఏ ద్వారా ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణపై చట్టంలో ఉంది." - పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి

**నాడు అన్న మాటలను నిజం చేస్తూ**

రాష్ట్ర ప్రజలకు ధరణి పోర్టల్‌ను బంగాళాఖాతంలో వేస్తామని హామీ ఇచ్చామని అనుకున్నట్లుగానే చేస్తున్నామని మంత్రి పొంగులేటి అన్నారు. ముసాయిదా బిల్లును 40రోజులు వెబ్‌సైట్‌లో ఉంచామని తెలిపారు. ఎమ్మెల్యేలు, మేధావులు ఇచ్చిన అంశాలను డ్రాఫ్ట్‌లో పెట్టామన్నా ఆయన 33 కలెక్టరేట్లలో ఒకరోజు చర్చ కూడా పెట్టారాని వివరించారు. 18 రాష్ట్రాల్లో ఆర్ఓఆర్ చట్టాలు పరిశీలించి భూభారతి తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు. గతంలో అర్ధరాత్రి ధరణి పోర్టల్‌ను తీసుకువచ్చారని ఆ పోర్టల్ కారణంగా 4 నెలలు రిజిస్ట్రేషన్లు జరగలేదని గుర్తుచేశారు. బేషజాలకు పోయి ధరణిని మార్చడం లేదని స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ధరణి పోర్టల్ రద్దు చేస్తున్నామని దాన్ని బంగాళాఖాతంలో వేస్తామంటే ప్రజలు కాంగ్రెస్‌ను ఆశీర్వదించారని చెప్పారు.

**భూ భారతిలో ఆరు మాడ్యూల్స్**

గతంలో ధరణిలో 33 మాడ్యూల్స్ ఉండేవి. భూభారతిని ఆరు మాడ్యూల్స్‌తో ప్రక్షాళన చేస్తున్నాం. ధరణి పోర్టల్‌లో ఆస్తుల వివరాలు చూసుకునే పరిస్థితి లేదు. కొల్లగొట్టిన భూములను సీక్రెట్ లాకర్ ధరణిలో పొందుపర్చారు. కొత్త చట్టంలో ప్రతి భూమి వివరాలు పొందుపరుస్తాం. ప్రభుత్వ భూముల కబ్జాపై భూభారతి ద్వారా ఫిర్యాదు చేసే అవకాశముందని మంత్రి అన్నారు.

# సంపాదకీయం

## బంగ్లా మైనారిటీల భద్రత ఎలా?

బంగ్లాదేశ్‌లో మైనారిటీల భద్రత సమస్యను మిస్రి లేవనెత్తినా, ఢాకా బలమైన వాదనలను ముందుంచినట్లు తెలిపారు. ఇది మైనారిటీలపై దాడులు లేదా ఇస్కాన్ సన్యాసి చిన్మోయ్ దాస్ బెయిల్‌పై విడుదల ను అభ్యర్థిస్తున్న న్యాయవాదులను నిర్బంధించడం, చంపడం లేదా కొట్టి చంపడం వంటి అంశాలను 'అంతర్గత' వ్యవహారాలుగా పేర్కొనడం ద్వారా భారత్‌కు సంబంధం లేని విషయం అనే స్పష్టమై న సంకేతాలు ఇచ్చింది. ఒక విధంగా యూనస్ ముందు మిస్రి నిస్సహాయంగా తిరిగి వచ్చినట్టు అర్థం అవుతుంది. పాకిస్తాన్ అణచివేత నుండి దేశాన్ని విముక్తి చేయడంలో ముక్తి బాహినికి సహాయం చేయడంలో భారత దేశం పాత్ర గురించి మిస్రి స్పష్టంగా లేవనెత్తే ప్రయత్నం కూడా చేసినట్టు కనిపించడం లేదు. బంగ్లాదేశ్‌లో షేక్ హసీనా ప్రభుత్వం కూలిపోయిన తర్వాత హిందువులపై, ఇతర మైనారిటీలపై జరుగుతున్న దాడులు మొత్తం భారత్ ప్రజలకు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. బంగ్లాదేశ్‌లో మైనారిటీలపై దాడులు 1947 నుండి జరుగుతూ ఉన్నప్పటికీ మొదటిసారిగా మొత్తం ప్రపంచంలో తీవ్ర ఆందోళన వ్యక్తం అవుతున్నది. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ఈ విషయమై అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ తీవ్ర ఆగ్రవేశాలు వ్యక్తం చేశారు. యూరోపియన్ యూనియన్ కూడా బంగ్లాదేశ్‌ను దుందుడుకుగా ప్రవర్తించడాన్ని ఖండించింది. చట్ట పాలనను కాపాడాల్సిన అవసరాన్ని, తగిన ప్రక్రియను, ప్రాథమిక హక్కులను గౌరవించాల్సిన అవసరాన్ని యూరోపియన్ యూనియన్ తాత్కాలిక ప్రభుత్వానికి పిలుపునిచ్చింది. డిసెంబర్ 9న ప్రధాన సలహాదారు ప్రొఫెసర్ ముహమ్మద్ యూనస్‌తో జరిగిన గోష్టిలో బంగ్లాదేశ్‌కు యూరోపియన్ యూనియన్ రాయబారి, ప్రతినిధి బృందం అధిపతి మైఖేల్ మిల్లర్ ఈ పిలుపిచ్చారు. కొద్ది రోజుల క్రితం ఆ దేశంలో మైనారిటీలపై జరుగుతున్న దాడులపై యుకె పార్లమెంట్ కూడా ఆందోళన వ్యక్తం చేసింది. బంగ్లాదేశ్‌లో మైనారిటీలపై జరుగుతున్న క్రూరత్వాన్ని ప్రపంచం ఇప్పుడు తీవ్రంగా ఖండిస్తున్నది. వాస్తవానికి, 1947లో విభజన జరిగినప్పటి నుండి అక్కడ మైనారిటీలు తీవ్ర అణచివేతకు గురవుతున్నారు. వారి ఆస్తులను దోచుకున్నారు, మహిళలను కిడ్నాప్ చేసి, అత్యాచారం చేసి, బలవంతంగా భారత దేశానికి పారిపోవాల్సిన పరిస్థితులు సృష్టిస్తున్నారు. 75 సంవత్సరాల నిరంతర హింస తర్వాత మొదటిసారి ప్రపంచం ఆందోళన వ్యక్తం చేస్తుంది. అయితే, ఈ విషయంలో భారత ప్రభుత్వం మాత్రం దిక్కుతోచని స్థితిలో కనిపిస్తున్నది. భారత విదేశాంగ విధానం కుప్పకూలిందా? అనే అనుమానం కలుగుతున్నది. విదేశాంగ మంత్రి పార్లమెంట్ ఉభయసభలలో ఓ ప్రకటన చేయడం మినహా ఈ విషయమై మన ఎంపిలు పార్లమెంట్ వేదికగా ఆగ్రవేశాలను వ్యక్తం చేసే ప్రయత్నం కూడా చేయలేదు. 1971లో దాదాపుగా మొత్తం ప్రపంచం భారత్‌కు వ్యతిరేకంగా నిలబడినా కేవలం నాటి ప్రధాని ఇందిరా గాంధీ ఎంతో సాహసోపేతంగా నాటి తూర్పు పాకిస్తాన్‌లో జరుగుతున్న దారుణమైన అణచివేతలు ఖండించారు. అంతేకాదు ప్రత్యక్ష జోక్యానికి తలపడ్డారు. గత 75 ఏళ్లలో భారత సైనికులు సాంకేతికంగా విజయం సాధించిన ఏకైక యుద్ధం అదే కావడం గమనార్హం. మొత్తం ప్రపంచాన్ని నివ్వెరపరచిన ఆ విజయానికి గుర్తుగా పాక్ సైనికులు భారత సైనికుల ముందు లొంగిపోతున్న చిత్రాన్ని భారత సైన్యం ప్రధాన కార్యాలయం నుండి తొలగించడం ద్వారా నాటి సాహసోపేత నాయకత్వం గురించిన స్మృతులను చెరిపివేసే విచిత్రమైన ప్రయత్నాలను ఇప్పుడు 50 ఏళ్ల తర్వాత చేస్తున్నారు. అయితే, పొరుగు దేశమైన బంగ్లాదేశ్ లో పరిస్థితులు అదుపు తప్పడం మన భద్రతకు సైతం ప్రమాదకారిగా మారుతున్నా భారత్ మౌనం వహిస్తున్నది. షేక్ హసీనా ఆ దేశం విడిచిపెట్టే వరకు అక్కడ జరుగుతున్న పరిణామాల గురించి భారత్ ఏమాత్రం అవగాహన లేకుండా ఉండటం మన దౌత్య, రక్షణ విధానాల ఘోర వైఫల్యాలకు నిదర్శనమే. హసీనా ప్రభుత్వం కూలిన తర్వాత మొదటిసారిగా డిసెంబర్ 9న, భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రి బంగ్లాదేశ్ విదేశాంగ సలహాదారు తౌహిద్ హుస్సేన్, తాత్కాలిక ప్రధాన మంత్రి ముహమ్మద్ యూనస్‌లను కలవడంతో పరిస్థితులపై భారత్ ఆందోళనలను స్పష్టంగా వ్యక్తీకరిస్తారని ఆశించాము. బంగ్లాదేశ్‌తో 'సానుకూల, నిర్మాణాత్మక, పరస్పర ప్రయోజనకరమైన సంబంధం' కోసం భారత్ విధానం పట్ల మిస్రి ఆశావాద స్వరాన్ని వినిపించినప్పటికీ, ఢాకా నుండి తగిన స్పందన కనిపించలేదు. దానితో ఆయన పర్యటన విఫలమిస్తోన్నట్లు స్పష్టం అవుతుంది. భారతదేశంలో హసీనాకు ఆశ్రయం కల్పించడం, తాత్కాలిక ప్రభుత్వం గురించి ఆమె చేసిన విమర్శనాత్మక ప్రకటనలకు సంబంధించిన ఉద్రిక్తతల నీడలో ఆయన జరిపిన చర్చలకు విలువ లేకుండా పోయింది. ఢాకా విమానాశ్రయంలో మాట్లాడుతూ, మిస్రి ఈ చర్చలను నిష్కపటమైన, ఉత్పాదక సంభాషణకు అవకాశంగా అభివర్ణించారు. రెండు దేశాల పరస్పర ప్రయోజనం కోసం ద్వైపాక్షిక సహకారాన్ని బలోపేతం చేయడానికి భారత్ నిబద్ధతను నొక్కి చెప్పారు. అయితే, ఢాకా మీడియాలో వచ్చిన కథనాలు ఈ పర్యటన పట్ల ఆసక్తికరంగా లేవు. ఒక ప్రముఖ దినపత్రికలో వచ్చిన వ్యాసంలో, ఈ అభివృద్ధి (సామూహిక తిరుగుబాటు) ముందు, ఒకటిన్నర దశాబ్దాలకు పైగా, భారత ప్రయోజనాలకు సేవ చేయడం కోసం న్యూఢిల్లీ ఒకే పార్టీపై, ఆచరణాత్మకంగా ఢాకాలో ఒకే జమీందార్ లాంటి దేశాధినేతపై ఆధారపడటం ద్వారా విదేశాంగ విధాన పజిల్‌ను అందించింది' అంటూ భారత్ అనుసరిస్తున్న విదేశాంగ విధానాన్ని ఆ రచయిత తూర్పారబట్టారు. బంగ్లాదేశ్‌లో మైనారిటీల భద్రత సమస్యను మిస్రి లేవనెత్తినా, ఢాకా బలమైన వాదనలను ముందుంచినట్లు తెలిపారు. ఇది మైనారిటీలపై దాడులు లేదా ఇస్కాన్ సన్యాసి చిన్మోయ్ దాస్ బెయిల్‌పై విడుదలను అభ్యర్థిస్తున్న న్యాయవాదులను నిర్బంధించడం, చంపడం లేదా కొట్టి చంపడం వంటి అంశాలను 'అంతర్గత' వ్యవహారాలుగా పేర్కొనడం ద్వారా భారత్‌కు సంబంధం లేని విషయం అనే స్పష్టమైన సంకేతాలు ఇచ్చింది. ఒక విధంగా యూనస్ ముందు మిస్రి నిస్సహాయంగా తిరిగి వచ్చినట్టు అర్థం అవుతుంది. పాకిస్తాన్ అణచివేత నుండి దేశాన్ని విముక్తి చేయడంలో ముక్తి బాహినికి సహాయం చేయడంలో భారత దేశం పాత్ర గురించి మిస్రి స్పష్టంగా లేవనెత్తే ప్రయత్నం కూడా చేసినట్టు కనిపించడం లేదు. ఇటువంటి ప్రస్తావనలు దౌత్యపరమైన వ్యూహంలో భాగం కాగలవు. యూనస్ ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకుని హసీనా ప్రకటనలు జారీ చేయడంపై ఢాకా ముఖ్యంగా ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ ప్రకటనలపై ఆగ్రహం వ్యక్తం చేయడం ద్వారా పరోక్షంగా భారత్‌ను దోషిగా నిలబెట్టే ప్రయత్నం చేస్తున్నది. యూనస్ ప్రభుత్వం ఇప్పుడు కేవలం బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ నాయకురాలు బేగం జియాను చూసి మాత్రమే భయపడుతున్నారు. సత్వరం ఎన్నికలు జరపాలని ఆమె చేస్తున్న ఒత్తిడుల కారణంగానే మరో సంవత్సరం వరకు సాధ్యం కాకపోవచ్చని అంటూ సంజాయిషీ ఇచ్చుకునే రీతిలో స్పందించారు. మొదటి నుండి షేక్ హసీనా భారత్‌కు మిత్రురాలు అనే భావనతో భారత ప్రభుత్వాలు బేగం జియాతో నామమాత్రపు సంబంధాలను సైతం ఏర్పర్చుకొనే ప్రయత్నాలు చేయలేదు. హసీనా ఆ దేశం నుండి నిష్క్రమించిన తర్వాత కూడా ఆమెతో సంబంధాలను పునరుద్ధరించే ప్రయత్నం చేయడం లేదు. నేడు బంగ్లాదేశ్‌లో భారత్ పట్ల సానుకూలంగా మాట్లాడేవారు లేని పరిస్థితి నెలకొంది. దౌత్యపరంగా, రెండు దేశాల మధ్య సాధారణ సంబంధాలు నెలకొనడం రెండు దేశాలకు సైతం అత్యవసరం. అయితే బంగ్లాదేశ్‌లో అటువంటి ఆదుర్దా ఉన్నట్లు కనిపించడం లేదు. వాణిజ్యం, కనెక్టివిటీ, విద్యుత్, నీరు, అభివృద్ధి సహకారం, కాన్సులర్ సహకారం, సాంస్కృతిక సహకారం వంటి అనేక సమస్యలు ఉన్నందున భారతదేశం సాధారణ స్థితిని పునరుద్ధరించడానికి ఆసక్తి చూపుతున్నట్లు కనిస్తున్నది. భారతదేశం, బంగ్లాదేశ్ బలమైన వాణిజ్య సంబంధాన్ని కలిగి ఉన్నాయి. భారతదేశం ఆసియాలో బంగ్లాదేశ్‌కు రెండవ అతిపెద్ద వాణిజ్య భాగస్వామి కాగా, దక్షిణాసియాలో భారతదేశపు అతిపెద్ద వాణిజ్య భాగస్వామిగా బంగ్లాదేశ్ ఉంది. బంగ్లాదేశ్‌తో టాటా మోటార్స్, విఐపి, ఇమామి, మారికో, డాబర్, ఆసియన్ పెయింట్స్, పిడిలైట్, అదానీ పవర్, హీరో మోటోకార్ప్ వంటి ముఖ్యమైన సంస్థలు వాణిజ్య సంబంధాలు కలిగి ఉన్నాయి. బంగ్లాదేశ్‌కు భారతదేశం ఎగుమతులు గత ఐదు సంవత్సరాలలో 7.17 బిలియన్ల డాలర్ల నుండి 2022లో 13.8 బిలియన్ల డాలర్లకు పెరిగాయి. భారతదేశం బంగ్లాదేశ్‌కు ఎగుమతి చేసే ప్రధాన ఉత్పత్తులు శుద్ధి చేసిన పెట్రోలియం, రిటైల్ కాని స్వచ్ఛమైన కాటన్ నూలు, ముడి పత్తి. అయితే, వ్యవసాయ ఎగుమతులు తగ్గడం, డిమాండ్ తగ్గడం వల్ల ఇటీవలి సంవత్సరాలలో ఎగుమతులు తగ్గాయి.గత కొన్ని సంవత్సరాలుగా బంగ్లాదేశ్ నుండి దిగుమతులు 2010-11లో 0.4-0.7 బిలియన్ డాలర్ల నుండి 2022- 23లో 2 బిలియన్ డాలర్లకు పెరిగాయి.

# నాటక కళోద్ధారకుడు గోవిందరావు


తెలుగు నాటకరంగ ఘనత ప్రపంచ వ్యాప్తంగా చాటిచెప్పే దిశగా అనేకమంది నటులు నాటకాలను ప్రదర్శించారు, నాటక సంస్థలను పోషించారు. అయితే పలు నాటక సంస్థలను స్థాపించి, కుటుంబాల సహితంగా ప్రదర్శనలు ఇచ్చి, నటులను ప్రోత్సహించి, ఇప్పటికీ నాటకాలకు ఆదరణ కొనసాగడానికి కారణభూతులై, నాటకాలే జీవిత పరమార్థంగా భావించి, అందుకు కృషిసల్పిన వనారస గోవింద రావుకు అకుంఠిత దీక్ష, అంకిత భావం కారణం. మనోవినోదిని, సురభి, ఆంధ్ర నాటక పరిషత్తు సంస్థలను స్థాపించి, ఆంధ్ర నాటక కళోద్ధారక బిరుదు నొంది, నాటక రంగ పితామహునిగా చరిత్రలో చిర స్థాయిగా నిలిచి పోయారు గోవింద రావు. గోవిందరావు 1867లో గంపరామన్న, పకీరమ్మ దంపతులకు జన్మించారు. అయన పెంపుడు తలిదండ్రులు సుంకమ్మ, వెంకోజీరావులు. గోవిందరావు అసలు పేరు పకీరప్ప. పెంపుడు తలిదండ్రులు పెట్టిన పేరు గోవిందప్ప. అదే గోవిందరావుగా మారింది. వెంకప్ప, గోవిందప్పకు, సంగీత, గాత్ర, పాట ఫిడేలు వాయించుట నేర్పుతు, చెన్నపురి, బొంబాయి, హైదరాబాదు మొదలగు పట్టణములకు తీసుకొనిపోయి నాటకములను చూపించే వాడు. చెన్న పురిలో అరవ నాటకములు, సారంగధర, వస్త్రాపహరణం, భువనేంద్ర సభ చూశారు. ఒక రోజున ఎవరికి చెప్పక నంద్యాల పారిపోయి, తాను తల్లిదండ్రులు లేని వాడననియు బీదవాడననియు జెప్పి అక్కడ జ్యోతి సుబ్బయ్యగారి నాటక సంఘములో పనిచేయుటకు చేరాడు. వారి దగ్గిర పాటలు తదితరాలు చాటుగా నేర్చుకొని, హరిశ్చంద్రలో విశ్వామిత్రుని పాత్ర నేర్చుకొని వేశాడు. సురభి గ్రామంలో కీచక వధ ప్రదర్శిస్తే, అందులో గోవిందరావు నకులుడి పాత్ర ధరించారు. 1895 లో సురభి గ్రామంలో రామి రెడ్డి చెన్నా రెడ్డి యింట్లో వివాహములు సందర్భంగా, వీధి నాటకం ఆడేందుకు, తన వారికి నేర్పించి తాను సేకరించిన పాటలు నేర్పి తెచ్చిన పరికరముల నుపయోగించి, చెన్నా రెడ్డి ఇంట్లోని చీరలు, దుస్తులు నగల సహా యముతో కీచక వధ ప్రదర్శించారు. తరువాత 'శ్రీ శారదా మనో వినోదినీ సభ' అనే నాటక సమాజాన్ని స్థాపించి, స్టేజి నాటకాలు వేయడం ప్రారంభించారు. ఆ సభే సురభి కంపెనీలకు మాతృసంస్థ.



ఈ సమాజ వ్యవస్థా పకుడు వనారస గోవిందరావు. కాగా వనారస సోదరులు వనారస గోవిందరావు, వనారస చిన్నరామయ్య కలిసి కడప జిల్లా చక్రాయపేట మండలములోని సురభిరెడ్డివారి పల్లెలో శ్రీ శారదా వినోదిని నాటక సభను ప్రారంభించారు. సురభిలో ప్రారంభమైన ఈ నాటక సభ కాలక్రమేణా సురభి నాటక సంఘంగా ప్రసిద్ధి చెందినది. రంగస్థలముపై స్త్రీ పాత్రలను స్త్రీలచే ధరింపచేసిన తొలి నాటక బృందం ఏదంటే అది కేవలం సురభి నాటక సమాజమే. స్త్రీలు నాటకాలలో నటించ కూడదని అంటున్న కాలంలో తన భార్యా బిడ్డలను నాటకాలలో నటింపజేసి, సురభి నాటక సమాజాన్ని నాట్యశాస్త్ర విహిత సమాజంగా తీర్చిదిద్దారు. నాటకంలోని పాత్రధారులందరూ ఒకే కుటుంబములోని సభ్యులవడం చేత స్త్రీలకు చెడ్డపేరు వస్తుందనే భయము ఉండేది కాదు. నాటక కళనే వృత్తిగా పెట్టుకొని జీవింప వాంఛగల ఇతర కుటుంబముల, తమలో చేర్చుకొన్నారు. బృందములోని సభ్యులకు రంగస్థలమే జీవితముగా సాగేది. ఊరూరూ తిరుగుతూ...పల్లె పల్లెనా నాటకాలతో జనాలను రంజింప జేసేవారు.విశ్వామిత్రుడు, నకులుడు, ఆంజనేయుడు, దొంగ, అర్జునుడు (సుభద్ర), రాజరాజ నరేంద్రుడు, హరిశ్చంద్రుడు, అనిరుద్ధుడు, రావణుడు, శ్రీరాముడు (సంపూర్ణ రామాయణం), విక్రమార్కుడు, బిల్వ మంగళుడు, జగన్మోహనుడు, హిరణ్యకశిపుడు, రుక్మాంగదుడు తదితర విభిన్న పాత్రలు పోషించారు. ఇలా 6సంపత్సరములు ఆంధ్ర దేశము, నైజాం, బర్మా తదితర ప్రాంతాల్లో సంచార మొసర్చి, కుటుంబములు ఎక్కువ అయినందున, సదరు కుటుంబాల అన్నదమ్ములు వేరు వేరు సంఘాలను ఏర్పాటు చేసుకున్నారు. 1908 వ సంవత్సరమునుండి 16 సంవత్సరములు గోవింద రావు ఇతరుల సహాయము లేక తన భార్య పిల్లలతోకనే స్వయముగా సంఘమును అభివృద్ధికి తెచ్చారు. తరువాత కంపెనీని సంచాల నాటక రంగంగా రూపొందించి, సంచారానికి పనికివచ్చే రేకులు, విద్యుత్ దీపాలు, వైర్ వర్క్ సామాగ్రి సంపాదించి పెద్దఎత్తున్న వివిధ ప్రాంతాలలో నాటక ప్రదర్శనలు ఏర్పాటుచేశారు.రంగూన్‌లో కూడా ప్రదర్శనలు ఇచ్చారు. 1917లో భీమవరంలో అంకాదహనం నాటకంలో ఆంజనేయ పాత్రలో నటిస్తుండగా గోవిందరావు ధరించిన దుస్తులకు నిప్పంటుకొని శరీరం కాలింది. నాటకాలలో నటించడానికి పనికిరాని పరిస్థితి ఏర్పడింది. అయినా కానీ నాటక సమాజాన్ని అయన వదిలి పెట్టలేదు. కాంతామణి నాటకంలో దొంగవేషం వేసి అద్భుతంగా నటించేవారు. అందుకే నాటక ప్రదర్శన కరపత్రాలలో 'కంపెనీ ప్రొప్రెయిటర్ చే దొంగవేషం ధరింపబడును' అని అచ్చు వేసేవారంటే అయన నటన ఎంత గొప్ప పేరు పొందిందో అర్థం అవుతుంది. 1929నాటికే ఆంధ్రదేశంలో నాటక కళ క్షీణదశ ప్రారంభమైందని గ్రహించి దానిని సరైన మార్గంలో పెట్టడానికి పెద్దలతో కలిసి ఆంధ్ర నాటక కళా పరిషత్తు స్థాపించారు. ఆ సమయంలోనే ఆ పరిషత్తు ఆయనకు 'ఆంధ్రనాటక కళోద్ధారక' బిరుదుతో సన్మానించింది. సురభి' నాటక కంపెనీ పితామహుడుగా అప్పటికే పేరొందిన వనారస గోవిందరావు ఆరు నెలల పాటు కష్టపడి, రాష్ట్రంలోని ప్రముఖులను కూడగట్టి, ఎంతోవ్యయానికి ఓర్చి, 'ఆంధ్ర నాటక కళా పరిషత్' ఆవిర్భావానికి దోహదపడ్డారు. సంస్థ ఆవిర్భావ సభలు 1929 జూన్ 19, 20, 21 తేదీల్లో తెనాలిలో వైభవంగా నిర్వహించారు. జీవితచరమాంకంలో ఏలూరు దగ్గర పొలసనపల్లిలో స్థిరనివాసం ఏర్పరుచుకొని దానధర్మాలు చేశారు. ఆయన శిలా విగ్రహాన్ని కళాకారులు ఏలారులో ప్రతిష్ఠించారు. జీవితాన్ని నాటకరంగానికి, నాటకోద్ధరణ కోసం ధారపోసిన వనారస 1953, డిసెంబర్ 19న మరణించారు.

# భారతీయ గ్రంథాలు కీర్తిసంకేతాలు

'అక్షరరూపం దాల్చిన ఒకే ఒక సిరాచుక్క లక్ష మెదళ్ళకు కదలిక" అని ఆర్యోక్తి. అక్షరం ఒక శక్తివంతమైన ఆయుధం. మానవుని భావనాతరంగాలు ఇతరులు స్పష్టంగా చదువగలిగే ఒక కెమెరా దృశ్యాలు. మనిషి తన ఆలోచనలను గ్రంథరూపంలోకి తెస్తే, తన తరువాతి కాలంలోనూ చదువగలిగే సాధనం అక్షరం. మనిషి అయు ప్రమాణం వందేళ్ళయితే, గ్రంథ ఆయు ప్రమాణం అనంతం. ఆ కారణంగానే హిందూ ధర్మంలో గ్రంథాన్ని సరస్వతి రూపంగా భావిస్తూ, గ్రంథ పూజను పుస్తకాల (సరస్వతి) పండుగ పేరుతో శరన్నవరాత్రులలో నిర్వ హించే ఆచారం కొనసాగుతున్నది. గ్రంథం పొరపాటున కాలికితగిలితే, కళ్ళకు అద్దుకునే సత్సంప్రదాయం భారతావనిలో ఉంది. గ్రంథానికి వయసు అనేది లేదు. అపౌరుషే యాలని భావించే వేదాలు మొదలుకుని, 2300ఏళ్ళ క్రితం కౌటిల్యుడు అర్థశాస్త్రం, అనంతరం పాణిని 'అష్టాధ్యాయి', పతంజలి 'యోగశాస్త్రం', భరతముని 'నాట్య శాస్త్రం', హాలుని 'గాథా సప్తశతి' ఇలా ప్రాచీన గ్రంథాలెన్నో ప్రపంచ సాహిత్యాకాశాన ధ్వజాలలాగ రెపరెపలాడే కీర్తి సంకేతాలుగా నిలుస్తున్నాయి. గ్రంథానికి మృతి లేదు. అక్షర రూపం దిద్దుకున్న ఆలోచన, రాసిన వసువును బట్టి ఎంతకాలం మన గలుగుతుందో నిర్ణయ మవుతుంది. తాళపత్ర, బూర్జపత్ర, తామ్రపత్ర, చర్మపత్ర రూపాలలో ఉన్నవి శిథిలా లైతే, తిరిగి ప్రతి లేఖనాలవుతాయి. మనిషి అజ్ఞానంతోనో , తెలియకో, విలువ స్వార్థపరుడై విధ్వంసం చేస్తే తప్ప, తామ్ర, శిలా రూపాలకు చావే లేదు కదా. భారతీయ సాహిత్య సంబంధిత అనేకానేక అపురూప గ్రంథాలు విదేశీయులను ఆకర్షించాయి. అలెగ్జాండర్ ప్రపంచ విజేత కావాలనే తలంపులో భాగంగా, భారత దేశాన్ని జయించడానికి వచ్చిన సందర్భంగా ఆయన గురువైన ఆరిస్టాటిల్, మన దేశ తత్వ సాహిత్యాన్ని తిరిగి వచ్చేపుడు తెమ్మన్నాడు. బుద్ధ బోధన గ్రంథాలు, విదేశీ యాత్రికుల సందర్శనలకు హేతువులైనాయి, చైనా, టిబెట్, ఆఫ్ఘనిస్టాన్, మంగోలియా దేశీయులు భారత సందర్శనతో పాటు, ఇక్కడి బౌద్ధ సాహిత్య మూల, అనువాద రూపాలలో తీసుకెళ్ళారు. అక్షరం కనుగొన బడడానికి ముందు వేద వాఙ్మయం శ్రుత సాహిత్యంగా ఉండేది. శ్రౌతం లిఖితం కావడం మానవ సంస్కృతీ వికాస పరి ణామ క్రమంలో ముఖ్య ఘట్టం. వేదాలు, బ్రాహ్మణాలు, అరణ్యకాలు, ఉపనిషత్తులు, పురాణాలు, ప్రస్తాన త్రయం, భారత భాగవత రామాయణాలు, ఉప పురాణాలు, స్మృతి గ్రంధాలు, భారతీయ



కథా సాహిత్యం, గ్రంథ రూపం సంతరించుకున్నాక, ప్రపంచంలో ఏ జాతీ, ఏ దేశం, భారత దేశానికి సాటి రావని, సర్వ ప్రపంచానికి ద్యోతకమైంది. భారతీయ సంస్కృతిని చాటిచెప్పే గొప్ప మాధ్యమం గ్రంథం. ప్రాచీన తాళపత్ర గ్రంధాలు నలంద, తక్షశిల తది తర విశ్వ విద్యాల యాలలో భద్రపరచ బడి, కొన్ని విదేశీ, విమతాల దాడులలో నశించాయి. మానవుని ఈర్ష్య, అసూయ, కుత్సిత బుద్ధి కారణాలుగా మానవ మేధ చాలాసార్లు మాడి మసి బొగ్గయింది. నేపాల్ విశ్వ విద్యాలయ గ్రంథాలయ భవనం ముందు యాభై వేల సంస్కృత అపురూప గ్రంథాలు తీవ్రవాదుల దాష్టీకానికి బలైన సంఘటన ఈ శతాబ్దపు విశాద ఘటన. ముద్రణా యంత్రాలు వచ్చాక, ప్రతుల ప్రచురణ సులభమైంది. ఒకేసారి ఒక గ్రంథ వందలాది ప్రతులు సిద్ధ మయ్యే సౌలభ్యం ఏర్పడింది. అంతకు ముందు రాజాస్థానాలలో ప్రతులు తయారు చేసే ఉద్యోగులు ఉండే వారు. అయితే మానవ నిర్మిత గ్రంథ తయారీ పని బహుకష్టంతో కూడుకునేది. గురువుకు ప్రాధాన్యత ఉండడం వల్లే గురు: బ్రహ్మ, గురుర్విష్ణు అన్న సూక్తి పుట్టు కొచ్చింది. దానిని ప్రసుతం గ్రంథానికి వర్తింప చేయవచ్చు. గ్రంథాలయం అందుబాటు వల్ల దూరవిద్యా విధానం కూడా అమలు లోనికి వచ్చింది. ముద్రణా యంత్రాల ఆధునీకరణ జరిగింది. మరీ ముఖ్యంగా డిజిటలైజేషన్ వల్ల ముద్రణ నాణ్యమైన, అందమైన ముద్రణలతో పాటుగా నేడు "ఈ గ్రంథాలు" ఉపయోగ పడుతున్నాయి. అయినా ముద్రిత గ్రంథ ఉపయోగం ఇంకా తగ్గు ముఖం పట్టలేదు. గ్రంథస్థ విషయాలు ప్రపంచ మంత విస్తృతం, ప్రపంచ వ్యాపితం అవుతున్నాయి. అనేకానేక శాస్త్ర గ్రంధాలు, సృజనాత్మక సాహితీ గ్రంథాలు, ఆధ్యాత్మి కాంశాలు, చరిత్ర, వివిధ విద్యలు, రూపాలు, మానసికోల్లాస ప్రధానాలు, ఒకటేమిటి... వేలాది అంశాలు, లక్షలాది గ్రంథాలు, కోట్లాది పాఠకులు నిత్యం దర్శనాలుగా ఉండడాన్ని చూస్తూనే ఉన్నాం. ప్రతి వ్యక్తి, ప్రత్యేక గ్రంథం లోకి వెళితే, అది బాహ్య ప్రపంచాన్ని మరిపించే, ఒక ప్రత్యేక ప్రపంచం అవుతున్నది. అందుకే మనిషికి అక్షరమన్నా, గ్రంథమన్నా అంత ప్రేమ, మమకారాలు. ముద్రణ వల్ల గ్రంథానికి విలువ ఏర్పడింది కనుక, డిమాండును బట్టి, వ్యాపారాత్మకత కారణంగా అధిక ధరల ప్రపంచం ఏర్పడుతున్నది.తొలి హైదరాబాద్ బుక్ ఫెయిర్ 1985లో హైదరాబాద్ లోని అశోక్ నగర్ సిటీ సెంట్రల్ లైబ్రరీలో జరిగింది. అనంతరం నిజాం కాలేజీ గ్రౌండ్స్, పబ్లిక్ గార్డెన్స్, ఎగ్జిబిషన్ గ్రౌండ్స్, కేశవ్ మెమోరియల్ హైస్కూల్ గ్రౌండ్స్ తదితర ప్రాంతాల్లో బుక్ ఫెయిర్లు జరిగాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి తెలంగాణ కళా భారతి (ఎన్టీఆర్ గ్రౌండ్స్)లో పుస్తక ప్రదర్శన నిరంతరం కొనసాగుతోంది. ప్రతి ఏటా హైదరాబాద్? వాసులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూసే హైదరాబాద్ బుక్?ఫెయిర్ ఈ నెల 19 నుంచి అట్టహాసంగా ప్రారంభం కానుంది. ఇందిరాపార్క్? సమీపంలోని ఎన్టీఆర్ స్టేడియంలో ఈ నెల 19 నుంచి 29 వరకు 37వ జాతీయ పుస్తక ప్రదర్శన జరగుతున్నది. పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులకు కావాల్సిన పుస్తకాలు, రచయితలకూ, వారు అక్కడే ఉండి పుస్తకాలు అమ్ముకునే సదుపాయం గల ప్రత్యేక స్టాల్, రోజూ సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహి స్తున్నారు. ప్రతి రోజూ మధ్యాహ్నం 2 నుంచి రాత్రి 8:30 గంటల వరకు, శని, ఆదివారాలు, సెలవు రోజుల్లో మధ్యాహ్నం 1 నుంచి రాత్రి 9 గంటల వరకు బుక్ ఫెయిర్ నిర్వహిస్తున్నారు. బహుభాషలు, రచయితలు, గ్రంథాలు, ముద్రాపకులు, ఒక్కచోట చేరితే అదొక విజ్ఞాన విశ్వమే కదా. అందుకే చాలామందికి ప్రీతిపాత్రం గ్రంథాల జాతరా. దేవున్ని జారతలో కొలిచినట్లే, గ్రంథాలను పరమ పవిత్రంగా భావించే సంస్కృతి భారతీయులది. కొనే వారు, చదివే వారు, సంరంభాన్ని కన్నుల పండువగా తిలకించే వారు, కౌటుంబిక, స్నేహ, ప్రేమికుల, విద్యార్థుల, రచయితల, కవుల, సాహితీ కారుల బృందాలు ఒక్క చోట కలిసి పండుగ చేసుకునే భాగ్యనగర పుస్తక మేళాకు వెళ్ళిన వారికి మరచిపోలేని అనుభూ తులను మిగులు స్తుంది అనేది నూటికి నూరుపాళ్ళ నిజం.

## భూగోళాన్ని చుట్టేసిన కాలుష్యమబ్బులు

ప్రపంచాన్ని కలుషిత గాలి చుట్టేసింది. విశ్వ మానవాళి ఊపిరితిత్తులు మసిబారుతున్నాయి. ప్రపంచమే ఊపిరి బిగబట్టి ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బతుకుతోంది. ముఖ్యంగా పట్టణాల్లో గాలి విషతుల్యం అవుతున్నది. ఏ దేశం చూసినా ఏ మున్నది గర్వ కారణం, సమస్త దేశాలు గాలి కాలుష్య నరక కూపం. నగరవాసుల జీవితం గాల్లో దీపమైంది. బయట పని చేస్తేనే రెండు పూటల ముద్ద దొరుకుతుందని, బయటకు వెళితే మరణం దరిచేరే ప్రమాదపు అంచున బతుకుతున్నామని నగరవాసులు వాపోతున్నారు. గాలి కాలుష్య కూపంలో జీవిస్తున్న నగరవాసులకు అనారోగ్యాలు, అకాల మరణాలు సర్వసాధారణం అయ్యాయి. పిఎమ్2.5 కాలుష్యానికి గురైన పట్టణవాసులకు గుండె జబ్బులు, అస్తమా, క్యాన్సర్, స్ట్రోక్, ఊపిరితిత్తుల సమస్యలతో పాటు పిల్లల్లో మానసిక అనారోగ్యాలు కలుగుతున్నాయి. ప్రపంచంలోనే అత్యంత కాలుష్య దేశంగా బంగ్లాదేశ్ (సగటు పిఎమ్2.5 గాఢత 79.9 మైక్రోగ్రామ్స్ పర్ క్యూబిక్ మీటర్) నిలుస్తున్నది. తరువాత స్థానాల్లో పాకిస్తాన్(సగటు పిఎం2.5 విలువ 73.7), ఇండియా(54.4), తజకిస్థాన్(49.0), బుర్కినా ఫాసో(46.6), ఇకాక్(43.8), యూఏఈ (43.0), నేపాల్(42.4) లాంటి దేశాలు కాలుషిత ప్రాంతాలుగా పేరు తెచ్చుకుంటున్నాయి. అత్యంత కలుషిత ప్రాంతాలుగా పేరొందిన దేశాలు సత్వరమే కాలుష్య కట్టడి చర్యలు తీసుకోవాలని, లేని యెడల ప్రజల జీవితకాలం తగ్గుతుందని, ప్రజారోగ్యం మంటగలుస్తుణదవి నిపుణులు సూచిస్తున్నారు. 29 నవంబర్ 2024 వివాహ ప్రకారం అత్యంత కాలుషిత నగరాల జాబితాలో లాహోర్(పాకిస్థాన్), ఢిల్లీ(భారత్), ఢాకా(బంగ్లాదేశ్), హనోయ్(వియత్నామ్), కోల్‌కతా(భారత్), కాట్మండూ(నేపాల్), దుబాయ్(యూఏఈ), జకార్తా(ఇండోనేషియా), సరజెవో(బోస్నియా), కరాచీ(పాకిస్థాన్) పట్టణాలు చోటు దక్కించుకున్నాయి. ఏయిర్ క్వాలిటీ ఇండెక్స్ వివరాల ప్రకారం నవంబర్ 21, 2024న ప్రపంచంతో అత్యంత కాలుషిత నగరాల జాబితాలో బ్రసెల్(బ్రెజిల్), రోమ్(ఇటలీ), స్కోప్జే(నార్థ్ మెసిడోనియా), వాంకోవర్(కెనడా), లైయాన్(ఫ్రాన్స్), కీవ్(ఉక్రెయిన్), మిన్నిపోలీస్(యూఎస్ఏ), సిడ్నీ(ఆస్ట్రేలియా), చికాగో(యూఎస్ఏ), టొరొంటో(కెనడా)లు చోటు దక్కించుకున్నాయి. సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వివరాల ప్రకారం నవంబర్ తివరి వారంలో అత్యంత కాలుష్య నగరంగా దేశ రాజధాని న్యూఢిల్లీ కీర్తి గడిస్తున్నది. దాని తర్వాత స్థానాల్లో హాజీపూర్, చర్కి ధద్రీ, హిస్సార్, సింగ్రౌలీ, భివానీ, రోహతక్ పట్టణాలులు నిలిచాయి. ఢిల్లీలో ప్రతి ఏట దాదాపు 12 శాతం మరణాలకు కారణం గాలి కాలుష్యాన్ని తేలింది. సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వివరాల ప్రకారం 26 నవంబర్ 2024న అత్యంత శుద్ధ గాలిని అందించే నగరాల జాబితాలో మదికెరీ(కర్నాటక), ఐజ్వాల్(మిజోరామ్), విజయపురి (కర్నాటక), కన్నూర్(కేరళ), షిల్లాంగ్(మేఘాలయా), చమరజనగర్(కర్నాటక), బాల్కోట్(కర్నాటక), కలబురగీ(కర్నాటక), నాగావ్(అస్సాం), కోలార్(కర్నాటక) నగరాలు తొలి 10 స్థానాలు దక్కించుకున్నాయి.

# గౌతమ్ ఆదాని ఆర్థిక అవకతవకలపై కాంగ్రెస్ పార్టీ చలో రాజ్ భవన్ ముట్టడి






**కూకట్ పల్లి,డిసెంబర్18(సూర్యరేఖ)** హైదరాబాద్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పిసిసి మహేష్ కుమార్ గౌడ్ పిలుపుమేరకు గౌతం ఆదానిపై వచ్చిన ఆర్థిక అవకతవకలపై విచారణకు డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ నేతలు చలో రాజ్ భవన్ ర్యాలీ చేపట్టారు.హైదరాబాద్ నెక్లెస్ రోడ్ నుంచి రాజ్ భవన్ వరకు జరిగిన ర్యాలీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిప్యూటీ ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మంత్రులు ఎమ్మెల్యేలు ఏఐసీసీ నేతలు పాల్గొన్నారు.మణిపూర్ అల్లర్లపై కేంద్ర ప్రభుత్వం స్పందించాలని వారు సందర్భంగా డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ. ఆదాని ఆర్థిక వ్యవహారం మణిపురం అంశాలపై కేంద్రం స్పందించాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రేవంత్ రెడ్డి రాజ్ భవన్ ఎదుట రోడ్డుపై బైఠాయించి మోడీ ఆదానిపై జరుగుతున్న ఆర్థిక అక్రమ అక్రమాలపై నినాదాలు చేశారు.

## తెలంగాణ ఫిలిం డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా దిల్ రాజు ప్రమాణ స్వీకారం...



**కూకట్ పల్లి,డిసెంబర్18(సూర్యరేఖ)** హైదరాబాద్ దిల్ రాజు బుధవారం ఉదయం ఆయన చాంబర్‌లో ప్రత్యేక పూజలు నిర్వహించి చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.టిఎఫ్ డిసి చైర్మన్ గా అవకాశం ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి కృతజ్ఞతలు దిల్ రాజు తెలిపారు.తెలుగు సినిమా పూర్వ వైభవం తీసుకురావాలి అందుకు అందరి సహకారం అవసరం ఉందన్నారు.తెలంగాణా సంస్కృతి అభివృద్ధికి కృషి చేస్తున్నాన ని,తెలుగు సినీ పరిశ్రమ మద్రాస్ నుంచి వచ్చిన తర్వాత గుర్తింపు వచ్చింది,ప్రపంచ వ్యాప్తంగా తెలుగు పరిశ్రమ ఇంకా అభివృద్ధి చెందాలని,టిఎఫ్ డిసి చైర్మన్ గా నాపై చాలా భాద్యతలు అప్ప చెప్పారని దానికి న్యాయం చేయాల్సిన బాధ్యత నాపై ఉందన్నారు. ఫిల్మ్ ఇండస్ట్రీకి,ప్రభుత్వానికి మధ్యలో వారధిగా పనిచేస్తానని,సినీ పరిశ్రమలోని అన్ని విభాగాల సమస్యలతో పాటు డిస్టబ్యూటర్స్ సమస్యల పరిష్కా రానికి కృషి చేస్తానని దిల్ రాజు అన్నారు.

## బాల్యవివాహాలపై విద్యార్థులకు అవగాహన..



**నిజాంపేట,డిసెంబర్18(సూర్యరేఖ)** మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో బుధవారం విజన్ ఏ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో బాల్యవివాహాలు,బాల కార్మికులు,బాలల అక్రమ రవాణా లేని సమాజాన్ని రూపొందించాలని ఉన్నత పాఠశాలప్రధానోపాధ్యాయులు పద్మారెడ్డి సూచించారు.ఈ సందర్భంగా అయన విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా కమ్యూనిటీ మొబిలైజర్ యాదగిరి,పాఠశాల ఉపాద్యాయులు ఈశ్వరయ్య,అర్జున్, సుకన్య, నరేష్, చంద్రకాంత్, కుమారస్వామి, షాదుల్, తదితరులు పాల్గొన్నారు.

## చట్టం ఎవరి చుట్టం గంటల్లో జైలు బెయిలు.?

**పేద మధ్యతరగతి ప్రజలకు అందనంత దూరంలో చట్టం..**

**కూకట్ పల్లి,డిసెంబర్18(సూర్యరేఖ)** బెయిల్ కు అర్హత ఉండి కూడా విడిపించే వారు లేక లక్షలాది మంది జైళ్ళలో ఏళ్ళ తరబడి ఎదురు చూస్తున్నారు.చట్టమా నీకు శతకోటి దండాలు.ధనం హెూదా,కులం,మతం,ప్రాంతం,ఉన్నత స్థానం, అధికారం ఇవన్నీ చట్టానికి దగ్గరీ చుట్టాలు.ఇవేవీ లేనివాళ్ళు జైలులో ఏళ్ల తరబడి మగ్గాల్సిందే. దేశంలోని కోర్టుల్లో 4.5 కోట్ల కేసులు పెండింగులో ఉన్నాయి. అయినా సరే ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ విషయంలో కోర్టులు పోలీస్ వ్యవస్థ వేగవంతంగా పని చేశాయి.ఒక కోర్టు 14 రోజుల రిమాండ్ విధిస్తే ఆ వెంటనే మరో కోర్టు బెయిల్ మంజూరు చేసింది.కోర్టే కాదు,పోలీసు వ్యవస్థ కూడా వేగవంతంగా జెట్ స్పీడులో పని చేసింది.అల్లు అర్జున్ కోసం వందలాది పోలీసులు, వందలాది ప్రభుత్వ సిబ్బంది,రాష్ట్రంలోనే రెండు పెద్ద కోర్టులు రోజు మొత్తం పని చేశాయి.అల్లు అర్జున్ కి ఇచ్చిన ఈ సమయంలో సగం సమయం పేద ప్రజలకు మధ్యతరగతి ప్రజలకు ఇచ్చినా దేశంలోని కోర్టుల్లో అన్ని కోట్ల కేసులు పెండింగులో ఉండేవి కావు..అని విశ్లేషకుల భావన..ఒక మహిళ



మరణించింది.ఆమె కుమారుడు చావుబతుకుల్లో ఉన్నారు. వందలాదిమంది హీరో హీరోయిన్లు నటీనటులు దర్శక నిర్మాతలు ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ని పరామర్శించినంత గొప్పగా కాకపోయినా ఆ చనిపోయిన రేవతి కుటుంబానికి తల కాస్త సహాయం చేసిన ఆ కుటుంబం కుదుటపడేదనే భవన అందరిలో కనిపిస్తుంది కానీ పేదోడు పేదోడే ఉన్నత వర్గానికి చెందిన వ్యక్తి పైసా బలం పరపతి కుల ఆదిపత్యం తో ముందుకు సాగినంత కాలం ఈ వ్యవస్థ బాగుపడదని అక్షరాల సత్యం అని పలువురు మేధావులు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## ఆటో డ్రైవర్ల సమస్యలపై బీఆర్ఎస్ అసెంబ్లీలో వాయిదా తీర్మానం....



**హైదరాబాద్,డిసెంబర్18(సూర్యరేఖ)** కాంగ్రెస్ ప్రభుత్వ అనాలోచిత చర్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆటో డ్రైవర్లు.ఉపాధి కోల్పోయి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, వారి కుటుంబాలను ఆదుకోవాలని అసెంబ్లీలో వాయిదా తీర్మానం..కాంగ్రెస్ మేనిఫెస్టోలో చెప్పినట్టుగా ఆటో డ్రైవర్ల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి,ఏడాదికి రూ. 12 వేలు ఆర్థిక సహాయం అందించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు.


## హైదరాబాద్ మహాధర్నకు తరలిన ఆర్టిజన్లు..



**నిజాంపేట,డిసెంబర్18(సూర్యరేఖ)** విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికులకు రెగ్యులర్ పోస్టులను కన్వర్షన్ ఇవ్వాలని కోరుతూ హైదరాబాద్ ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద చేపడుతున్న మహాధర్నా కార్యక్రమానికి నిజాంపేట,, రామాయంపేట ఉమ్మడి మండలాల ఆర్టీజన్ లు తరలి వెళ్లారు.ఆర్టిజన్ల సమస్యల పరిష్కారం కొరకై మహా ధర్నాలో పాల్గొన్నామని రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఆర్టిజన్ల సమస్యలను పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీవీఎసిజేఏసీకో కన్వీనర్ వడ్ల తిరుపతి,దేవరాజ్, భూమయ్య, తదితరులు పాల్గొన్నారు.


## కానిస్టేబుల్ కుటుంబానికి అండగా నిలిచిన తోటి కానిస్టేబుల్





**నిజాంపేట,డిసెంబర్18(సూర్యరేఖ)** సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో ఘోర రోడ్డు ప్రమాదంలో మరణించిన పి.వెంకటేశం పోలీస్ కానిస్టేబుల్ మృతి పట్ల ఉమ్మడి మెదక్ జిల్లాలోని సహచర కానిస్టేబుల్ లు కళ్యాణి,డాం తిరుపతి పోలీస్ శిక్షణ కేంద్రంలో శిక్షణ పొందిన తోటి కానిస్టేబుల్ లో బృందం 2007 బ్యాచ్ మెట్స్ అందరూ కలిసి అతని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ కానిస్టేబుల్ కుటుంబానికి రూ.4 లక్షలు విరాళంగా అందజేశారు,ఇట్టి విషయంలో మృతుడు వెంకటేష్ కుటుంబానికి అండగా నిలిచిన తోటి కానిస్టేబుల్ లను గ్రామస్తులు పలువురు అధికారులు అభినందించారు. ఈ కార్యక్రమంలో మహిపాల్, సుధాకర్,మహేష్, వెంకటేష్, నర్సింలు, కృష్ణగౌడ్, రెడ్డియా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వైన్స్ షాప్ లను తనిఖీ చేసిన ఎక్సైజ్ అధికారులు..




**నిజాంపేట,డిసెంబర్18(సూర్యరేఖ)** మండల కేంద్రంలోని ఎల్లమ్మ తల్లి వైన్స్ లో బుధవారం సంగారెడ్డి ఎన్ఫోర్స్మెంట్ సిఐ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టారు.వైన్స్ షాపు నిర్వాహకుల నౌకరి నామతో పాటు రికార్డులను పరిశీలించారు.ఎమ్మార్పీ ధరలకే మద్యం విక్రయించాలని,రోజు రోజు వారి స్టాక్ వివరాలను నమోదు చేయాలని వైన్స్ నిర్వాహకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో సంగారెడ్డి ఎన్ఫోర్స్మెంట్ ఎస్ఐ అనిల్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ విట్టల్, కానిస్టేబుల్ మల్కయ్య, కరీం, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ



**రామాయంపేట,డిసెంబర్18(సూర్యరేఖ)** రామాయంపేట మండల కేంద్రంలోని హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్ గురు స్వామి,మర్కు నగేష్ గురుస్వాముల ఆధ్వర్యంలో రామాయంపేట పట్టణానికి చెందిన హర్ష కన్నె స్వామి అయ్యప్ప మహా పడిపూజను అంగరంగ వైభవంగా నిర్వహించారు.అయ్యప్ప భజన సంకీర్తనలు, భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.అయ్యప్ప నామస్మరణతో దేవాలయ ప్రాంగణం అంతా మారు మ్రోగిపోయింది.అనంతరం 18 మెట్ల పడి వెలిగించి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ అయ్యప్ప మహా పడిపూజా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కృష్ణమూర్తి గురుస్వామితో పాటు అధిక సంఖ్యలో అయ్యప్ప స్వాములు పట్టణ ప్రజలు భక్తులు పాల్గొన్నారు.

## సంతలో దొంగతనాల నివారణకు చర్యలు తీసుకోవాలని ఎస్సై రాజుకు వినతి

**బహుజన సమాజ్ పార్టీ మున్సిపాలిటీ కమిటీ అధ్యక్షులు పట్నం రమేష్ కురుమ**

**తుర్కయంజాల్,డిసెంబర్18(సూర్య రేఖ)** ప్రతి ఆదివారం అంబేద్కర్ చౌరస్తా నుంచి పాత యంజాల్‌కు వెళ్లే దారిలో కూరగాయాల సంతలో దొంగతనాల నివారణకు చర్యలు తీసుకోవాలని బహుజన సమాజ్ పార్టీ మున్సిపాలిటీ కమిటీ అధ్యక్షులు పట్నం రమేష్ కురుమ ఆదిబట్ల ఎస్సై కే.రాజును కోరారు.ఈ మేరకు పార్టీ నాయకులతో కలిసి ఎస్సై కే.రాజును మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా పట్నం రమేష్ కురుమ మాట్లాడుతూ..అంబేద్కర్ చౌరస్తా నుంచి పాత యంజాల్ కు వెళ్లే దారిలో ప్రతి ఆదివారం జరిగే కూరగాయల సంతలో సెల్ ఫోన్ దొంగతనాలు,జేబు దొంగతనాలతో సామాన్య ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు.దీంతో ఆర్థికంగా నష్టపోతున్నారన్నారు.సమస్య పరిష్కారానికి



పోలీసు సిబ్బందితో పెట్రోలింగ్ నిర్వహించాలని కోరామన్నారు.ఈ మేరకు ఎస్సై సానుకూలంగా స్పందించినట్లు ఆయన వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు లపంగి రాజు,జనరల్ సెక్రటరీ మల్లెల రఘు,సీనియర్ నాయకులు జంతుక సైదులు,చెట్టుపల్లి వాసుదేవ్ తదితరులు పాల్గొన్నారు.

## నాయిబ్రాహ్మణులకు న్యాయం చేయాలని ఎంపీడీవోకు వినతి పత్రం అందజేత..




**నిజాంపేట,డిసెంబర్18(సూర్యరేఖ)** మండల పరిధిలోని కల్వకుంట గ్రామంలో నాయిబ్రా హ్మణ సంఘం స్థలాన్ని గ్రామానికి చెందిన ఒక వ్యక్తి కబ్జాకు గురి చేయడం జరిగిందని బుధవారం ఎంపీడీవో రాజిరెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నాయిబ్రాహ్మణ సంఘంకు చెందిన 5-25 ఇంటి నెంబర్ లో తొమ్మిది గుంటల స్థలం ఉండేదని,అట్టి స్థలంలో గ్రామానికి చెందిన ఒక వ్యక్తి ఇంటి నిర్మాణం చేపట్టడం జరుగుతుందని,అట్టి నిర్మాణాన్ని నిలుపుదల చేసి మాకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంఘం సభ్యులు మంగలి రమేష్,లక్ష్మణ్, నర్సింలు,పాండు, యాదగిరి,రామ్ లక్ష్మణ్, తిరుపతి, లక్ష్మి, వెంకటలక్ష్మి, సతీష్,సాయి, తదితరులు పాల్గొన్నారు.


# భక్తులకు సౌకర్యంగా ఉంటున్న అయ్యప్ప దేవాలయం






**కొన్ని సంవత్సరాలుగా మాలలు వేస్తున్న అయ్యప్ప స్వామి మాలధారులు**

**రామాయంపేట,డిసెంబర్18(సూర్య రేఖ)** రామాయంపేట పట్టణ శివారులోని అయ్యప్ప స్వామి దేవాలయం ఎంతో మంది అయ్యప్ప భక్తులకు ఎంతో సౌకర్యంగా ఉంటుంది.గత కొన్ని సంవత్సరాల క్రితం నిర్మించిన ఈ దేవాలయం వద్ద పట్టణంతో పాటు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన అయ్యప్ప స్వామి భక్తులు భక్తిశ్రద్ధలతో మాలలు వేసి ఇక్కడే తమ మాలను వేయడం జరుగుతుంది. రామయంపేటకు ఊరి చివరన ప్రశాంత వాతావరణంలో నిర్మించిన ఈ దేవాలయం వద్ద భక్తులు మాలధారులు ఎంతో నియమిష్టలు పాటించి తాము వేసిన అయ్యప్ప మాల ముగిసే వరకు ఎంతో భక్తిశ్రద్ధలతో పూర్తి చేయడం జరుగుతుంది.ఈ ఆలయ నిర్మాణానికి పల్లె జితేందర్ గౌడ్ గురు స్వామి,మర్కు నగేష్ గురుస్వామితో పాటు మరికొంతమంది ధాతలు ముందుండి అహర్నిశలు కృషిచేసి ఆలయ నిర్మాణం చేపట్టడంతో పాటు ఇందులో పలు రకాల దేవాలయాలతో పాటు స్వాములకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్మాణాలు సైతం చేపట్టారు.జాతీయ రహదారి పక్కనే ఉండడంవల్ల హైదరాబాద్ నుంచి ఆదిలాబాద్ వరకు వెళ్లి రహదారులు అందుబాటులో ఈ గుడి ఉండడం వల్ల అయ్యప్ప మాల వేసిన భక్తులతో పాటు ఇతర భక్తులకు అందుబాటులో ఈ గుడి ఉండడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.



అంతేకాకుండా నిత్య అన్నదానం చేపట్టడంతో పాటు మాలలు వేసిన సమయంలో రోజు భక్తులకు,మాలదారులకు సంబంధించి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుంది. జాతీయ రహదారి పక్కనే ఈ గుడి ఉండడం వల్ల ఏదైనా కారణాల వల్ల మాలదారులు తమ గమ్యానికి చేరుకోవడంలో ఆలస్యమైతే ఇక్కడ వారు ఉండడానికి అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగింది. దీంతో చుట్టుపక్కల గ్రామాలతో పాటు పట్టణంలో మాలధారులు వేసిన వారికి ఎంతో సౌకర్యంగా ఉండడం జరుగుతుంది.

## మల్లన్న గుట్ట శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో నవగ్రహ నంది దేవతల ప్రతిష్ట మహోత్సవంలో రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామిరెడ్డి





**తుర్కయంజాల్,డిసెంబర్18(సూర్య రేఖ)** తుర్కయంజాల్ మున్సిపాలిటీ మునగనూరులో శ్రీ భ్రమరాంబ సహిత మల్లికార్జున స్వామి దేవాలయం మల్లన్నగుట్ట ప్రాంగణంలో బుధవారం రోజు శ్రీ నవగ్రహ,నందిదేవత ప్రతిష్ట మహెూత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామిరెడ్డి,కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్యలు హాజరయ్యారు.ఈ సందర్భంగా నవగ్రహ దేవతలను దర్శించుకున్నారు. తదనంతరం మల్ రెడ్డి రామ్ రెడ్డి మాట్లాడుతూ. దినదిన అభివృద్ధి చెందుతున్న మునగనూరు దేవాలయం మల్లన్న జాతర అంటే ఈ ప్రాంతంలో 10 గ్రామాల ప్రజలందరూ కలిసి మెలిసి పండుగ చేసుకునేవారన్నారు.పురాతన దేవాలయాన్ని అభివృద్ధి చేయడంలో స్థానిక కౌన్సిలర్లు గ్రామస్తులు అందరూ కలిసి అంగరంగ వైభవంగా మల్లికార్జున స్వామి గుడిని బ్రహ్మాండంగా డెవలప్ చేస్తున్నారని వారన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు వేముల స్వాతి అమరేందర్ రెడ్డి,సంగీత మోహన్ గుప్త,ఆలయ పాలక కమిటీ సభ్యులు,కార్యక్రమదాతలు మేకం లక్ష్మయ్య ధనమ్మ దంపతులు,వేముల భాస్కర్ రెడ్డి,వేముల అమరేందర్ రెడ్డి,గ్రామ ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

**గాయత్రీ కాలేజీ టీచర్ సంగీత**



**ఆందోల్,డిసెంబర్18(సూర్య రేఖ)** విద్యార్థి దశలో పిల్లలు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఇంపాక్ట్ ట్రైనర్ పట్లోల సంగీత పోటర్ సూచించారు.రాయికోడ్ జెడ్పీహెచ్ఎస్ రాయికోడ్ అండ్ తెలంగాణ సోషల్ వెల్ఫేర్ స్కూల్,జూనియర్ కాలేజీ గర్ల్స్,అల్లాపూర్ రాయికోడ్ విద్యార్థులకు ఇంపాక్ట్ ట్రైనర్ పట్లోల సంగీత పోటర్ వ్యక్తిత్వ వికాసం గురించి బుధవారం వివరించారు.ఈ సందర్భంగా సంగీత మాట్లాడుతూ..స్టూడెంట్స్ తల్లిదండ్రులను,గురువులను గౌరవించాలని, క్రమశిక్షణను కలిగి ఉండాలని,గురువులు చెప్పిన విషయాలను పాటించి ఉన్నత స్థానంకు ఎదగాలని సూచించారు.పిల్లలు చెడు వ్యసనాలను అలవాటు చేసుకోరాదని,సెల్ ఫోన్లకు దూరంగా ఉండాలన్నారు. మయపాలన పాటించి సమయాన్ని వృధా చేయకుండా, మంచిగా చదువుకోవాలని సూచించారు. మొబైల్ ఫోన్లను ఎక్కువగా వాడకూడదని పిల్లలు శ్రద్ధతో చదవాలని ఎప్పుడైతే మనం మంచిగా చదివి తల్లిదండ్రులు,ఉపాధ్యాయుల పేరు నిలబెట్టాలని, అప్పుడే మంచి గుర్తింపు,పేరు వస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ అంజయ్య సార్,ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ సార్,జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ దస్తురని,వైస్ ప్రిన్సిపాల్ రమ్య పాల్గొన్నారు.

## తాజా మాజీ సర్పంచ్ హనుమంత్ కుమారుని డోలహారణం కార్యక్రమంకు హాజరైన ప్రముఖులు





**ఆందోల్,డిసెంబర్18(సూర్యరేఖ)** సంగారెడ్డి జిల్లా రాయికోడు మండలం హస్నాబాద్ తాజా మాజీ సర్పంచ్ హనుమంత్ ముదిరాజ్ గారి కుమారుని డోలహరణంకు పలువురు ప్రముఖులు హాజరయ్యారు.వివిధ పార్టీల నాయకులు,ప్రజా నాయకులు పార్టీలకు అతీతంగా మాజీ సర్పంచులు తాజా మాజీ ఎంపీటీసీలు,గ్రామ ప్రజలు, అభిమానులు, యువకులు, సోదర సోదరీమణులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రముఖులు మాట్లాడుతూ..వారి కుటుంబానికి ఆ దేవుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భోజన తాంబూలాలను స్వీకరించారు.ఈ కార్యక్రమానికి హాజరైన రాయికోడ్ మండలంలోని వివిధ గ్రామాల ప్రజలకు, అధికారులకు, అనధికారులకు, శ్రేయోభిలాషులకు, బంధుమిత్రులకు తాజా మాజీ సర్పంచ్ హనుమంతు ముదిరాజ్ ధన్యవాదాలు తెలిపారు.

## ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకున్న రాజు కుటుంబాన్ని పరామర్శించిన డాక్టర్ మోహన్ నాయక్



**రామాయంపేట,డిసెంబర్18(సూర్య రేఖ)** పేదలకు తన వంతుగా లీలా గ్రూప్ తరపున అండగా ఉంటానని గ్రూప్ చైర్మెన్ డాక్టర్ మోహన్ నాయక్ అన్నారు.మెదక్ జిల్లా రామాయంపేట మండలం దంతాపల్లి గ్రామానికి చెందిన బాదావత్ రాజు ఆర్థిక ఇబ్బందులు భరించలేక ఆత్మహత్య చేసుకోవడంతో విషయం తెలుసుకున్న లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్ తాండకు వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి రూ.5 వేల రూపాయల నగదు,నిత్యవసర సరుకులు,25 కిలోల బియ్యం అందించారు.మృతుని పిల్లలకు చదువు కోసం ఆర్థిక సహాయం చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.ఇలాంటి విషయం ఉన్న తన దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో లంబాడీ ఐక్యవేదిక కోఆర్డినేటర్ గుగులోతు సురేష్ నాయక్,బన్సీలాల్,పాండు,నరేందర్,గ్రామ పెద్దలు,మహిళలు పాల్గొన్నారు.

## వధువు వివాహానికి పుస్తెమెట్టెలు అందించి ఔదార్యం చాటిన సంఘ సేవకుడు వెంకుగారి రాజిరెడ్డి



**రామాయంపేట,డిసెంబర్18(సూర్య రేఖ)** సమాజంలో పేద కుటుంబాలకు తన వంతుగా అండగా ఉంటానని ప్రముఖ సంఘ సేవకుడు వెంకు గారి రాజిరెడ్డి అన్నారు.మెదక్ జిల్లా రామాయంపేట మండల పరిధిలోని వెంకటాపూర్(ఆర్) గ్రామానికి చెందిన హనుమండ్ల కింది స్వామి,నాగలక్ష్మిల కుమార్తె సాత్విక వివాహం రామయంపేట పట్టణంలోని ఎర్రం విట్టలు ఫంక్షన్ హాల్లో అంగరంగ వైభవంగా జరిగింది.ఈ వివాహానికి ప్రముఖ సంఘ సేవకుడు వెంకుగారి రాజిరెడ్డి పుస్తెమెట్టెలు అందించి తన ఔదార్యాన్ని చాటుకున్నారు. రాజిరెడ్డి చేస్తున్న సేవకు గ్రామస్తులతో పాటు మండలంలోని పలువురు ఆయనను కొనియాడారు.ఇలాంటి కార్యక్రమాలు చేయడం వల్ల ఎంతోమందికి ధైర్యం కలుగుతుందని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో క్యాదారి నర్సింలు, హనుమల్లకింది ఎల్లం,అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ ఎల్లంపల్లి నర్సింలుకు ద అమెరికన్ యూనివర్సిటీ తరపున డాక్టరేట్

**అభినందించిన బాల్యమిత్రులు**



**టేక్మాల్,డిసెంబర్18(సూర్య రేఖ):** ఈనెల ఒకటో తారీకున ముంబైలోని సోఫియా బాబా ఆడిటోరియంలో జరిగిన కాన్వకేషన్ లో గత దశాబ్ద కాలంగా జర్నలిజం వృత్తిలో సేవలందిస్తున్న సీనియర్ జర్నలిస్ట్ ఎల్లంపల్లి నర్సింలుకు యూఎస్ఏ ద అమెరికన్ యూనివర్సిటీ వారు గౌరవ డాక్టరేట్ ప్రధానం చేశారు.ఈ సందర్భంగా తన చిన్ననాటి మిత్రులు శాలువా కప్పి,పూలదండలతో శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ జర్నలిస్టు ప్రసాద్ గౌడ్, శాకీర్, జీవన్ రాథోడ్(జీల్యా నాయక్),అజాం పాషా తదితరులు పాల్గొన్నారు.

## ముప్పారం ప్రకాష్ సోదరుని కుమారుని పెళ్లి వేడుకలు

**హాజరైన స్నేహితులు**



**ఆందోల్,డిసెంబర్18(సూర్య రేఖ)** సాహసం రాష్ట్ర అధ్యక్షులు ముప్పారం ప్రకాష్ అన్నా కుమారుడు పెండ్లి వేడుకలకు హాజరైన రాయికోడ్ మండల ఎమ్మార్పీఎస్ కమిటీ సభ్యులు,యూసుపూర్ ప్రవీణ్,జర్నలిస్ట్ రమేష్,శేఖర్ ముదిరాజ్,గ్రామ యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ చర్చికి వందేళ్లు

- క్రిస్మస్ పండుగకు ముస్తాబవుతున్న చర్చి
- 1914లో ప్రారంభమైన చర్చి నిర్మాణం
- 1924 డిసెంబర్ 25న పూర్తి
- అద్భుత నిర్మాణం వెనుక ఆసక్తికర విషయాలు




**కొల్చారం,డిసెంబర్18(సూర్య రేఖ):** తెలంగాణలోని మెదక్ జిల్లాలో ఉన్న చర్చికి ఎంతో ప్రత్యేకత ఉంది.ఆసియాలోనే రెండో అతిపెద్ద క్రైస్తవ ప్రార్ధనా మందిరంగా పేరు పొందిన మెదక్ చర్చికి ఈ ఏడాదితో వంద వసంతాలు పూర్తవుతున్నాయి.ఈ క్రమంలో ఉత్సవాలకు ముస్తాబవుతోంది మెదక్ చర్చి,వందేళ్లు పూర్తి చేసుకుంటున్న నేపథ్యంలో మెదక్ చర్చి నిర్మాణం వెనుక ఉన్న ఇంట్రెస్టింగ్ స్టోరీ..కట్టడంలో నిపుణులు చూపిన నైపుణ్యానికి సంబంధించిన ఆసక్తికర అంశాలు ఇదే,తెలంగాణలో ప్రముఖ పర్యాటక ప్రదేశం. ఆసియాలోనే రెండో అతిపెద్ద క్రైస్తవ ప్రార్ధన మందిరం. మెదక్ చర్చికి ఈ ఏడాదితో 100 ఏళ్లు పూర్తయ్యాయి. వందేళ్ల చరిత్ర ఉన్న మెదక్ కేథడ్రల్ చర్చి నిర్మాణం ఓ అద్భుతం.175 అడుగుల ఎత్తు..100 అడుగుల వెడల్పుతో కనిపించే ఈ చర్చి నిర్మాణం వెనుక భారతీయ నిపుణులతో పాటు, విదేశీ నిపుణుల కళ కూడా దాగుంది.రెండంతస్తుల్లో నిర్మించిన ఈ కట్టడం,శిఖరం వందేళ్లు పూర్తైనా ఏమాత్రం చెక్కు చెదరకుండా ఉందంటే ఈ నిర్మాణం ఎంత పటిష్టంగా నిర్మించారో అర్థం చేసుకోవచ్చు.నిర్మాణం పటిష్టంగా ఉండేందుకు ఆనాడు భారతీయ పురాతన పద్ధతులను అనుసరించినట్లు చెప్తుంటారు.గోడల నిర్మాణమే కాదు చర్చిలోపల రంగురంగుల గాజు ముక్కలతో ఏర్పాటు చేసిన పెయింటింగ్స్ ఈ చర్చికే హైలైట్.ఏసుక్రీస్తు పుట్టుక,శిలువ వేయడం,ఆరోహణం ఇవన్నీ ఈ పెయింటింగ్స్లో కళ్లకు కట్టినట్లు కనిపిస్తుంటాయి.ఇవన్నీ ఒకే గాజుపై వేసినవి కాదండోయ్,ఇంగ్లాండ్లో గాజు ముక్కలపై విడివిడిగా పెయింటింగ్ వేసి వాటిని ఇక్కడికి తీసుకొచ్చి అమర్చారు. కాగా సూర్య కిరణాలు పడితేనే ఆ పెయింటింగ్స్ కనిపించటం వీటి అసలు ప్రత్యేకత.అంటే ఉదయం 6 గంటల నుంచి మొదలు సాయంత్రం 6 గంటల వరకే ఈ పెయింటింగ్స్ కనిపిస్తాయి.6 గంటల తర్వాత ఫ్లడ్ లైట్స్ వేసి వెతికినా కనిపించవు.దీని వెనుక ఉన్న పరిజ్ఞానం అందరినీ అబ్బురపరుస్తుంది.మరో విశేషం ఏమిటంటే ఉత్తరం దిక్కున ఉన్న మూడో కిటికీపై అసలు సూర్య కిరణాలే పడవు అయినా,అది ప్రకాశిస్తుంటుంది.ఇక్కడి రాళ్లపై సూర్య కిరణాలు వక్రీభవనం చెంది ఆ కిటికీపై పడటం వల్ల ఇలా జరుగుతోందని నిపుణులు విశ్లేషిస్తుంటారు.చర్చి నిర్మాణంలో వాడిన మార్బుల్స్ ను ఇంగ్లండ్,ఇటలీ నుంచి తీసుకొచ్చినట్టు చరిత్రకారులు చెప్తుంటారు.చర్చి లోపల రీసౌండ్ రానివిధంగా నిర్మాణంలో జాగ్రత్తలు తీసుకున్నారు.చర్చి మొత్తం నిర్మాణానికి కేవలం రాతి,డంగు సున్నాన్ని మాత్రమే వాడటం ఇంకో ప్రత్యేకత. పిల్లర్లు, భీములు లేకుండా రెండు అంతస్తులతో విశాలమైన ప్రార్థనా మందిరంతో పాటు,పొడవైన శిఖరాన్ని నిర్మించడం ఆనాటి నిపుణుల నైపుణ్యానికి నిదర్శనం.200 అడుగుల పొడవుతో సువిశాలమైన చర్చి సందర్శకులను ఇట్టే కట్టిపడేస్తుంది. 1914 సంవత్సరం మొదటి ప్రపంచయుద్ధం జరుగుతున్న సమయంలో అగ్రరాజ్యాల ఆధిపత్య పోరులో వేలాది మంది యుద్ధానికి సమిధలయ్యారు.ఎన్నో ఇబ్బందులు పడ్డారు. ఇందుకు భారత్ మినహాయింపేమీ కాదు.

**‘ ఉత్సవాలకు ముస్తాబవుతున్న కట్టడం**
**‘ 1914లో ప్రారంభమైన చర్చి నిర్మాణం**
**‘ 1924 డిసెంబర్ 25న పూర్తి..**
**‘ అద్భుత నిర్మాణం వెనుక ఆసక్తికర విషయాలు**

చేసుకునేందుకు పనిలేక,తినేందుకు తిండిలేక,రోజులు లెక్కబెట్టుకుంటూ బిక్కుబిక్కుమంటూ గడిపారు.అలాంటి భయంకరమైన కరువు పరిస్థితుల్లో చార్లెస్ వాకర్ అనే ఇంగ్లాండ్ దేశస్థుడు కరుణామయుని కోవెల నిర్మాణం తలపెట్టారు.ఇలాగైనా ప్రజలకు కాస్త పని దొరుకుతుందనేది చార్లెస్ ఆలోచన.ఇందుకోసం ఆరో నిజాం 1000 ఎకరాల భూమిని కేటాయించారు.1914లో ప్రారంభమైన చర్చి నిర్మాణం 1924 డిసెంబర్ 25న పూర్తైంది.పదేళ్ల పాటు సుమారు 12 వేల మంది కూలీలు ఈ నిర్మాణంలో పాలుపంచుకుని ఉపాధి పొందారు.ఈ చర్చి నిర్మాణ సమయంలోనే మెదక్కు “మెతుకు సీమ” అనే పేరు వచ్చిందని చెప్తుంటారు.ఈ చర్చి నిర్మాణానికి అప్పట్లోనే రూ.14 లక్షలు ఖర్చు చేశారు.కొంత కాలం కిందట రూ.2 కోట్లతో మరమ్మతులు చేశారు.ఈ చర్చిలో ఒకేసారి 5 నుంచి 6 వేల మంది కూర్చొని ప్రార్థనలు చేసుకునేంత విశాలమైన స్థలం ఉంటుంది.క్రిస్మస్,గుడ్ ఫ్రైడేలాంటి పర్వదినాల్లో ఈ చర్చిని సందర్శించేందుకు తెలంగాణ వ్యాప్తంగా ఉన్న ప్రజలే కాదు దేశ, విదేశీయులు కూడా వస్తుంటారు.సందర్శకుల్లో క్రైస్తవులే కాదండోయ్.. ఇతర మతస్థులు కూడా ఉంటారు.కేవలం పర్వదినాల్లోనే కాదు..ఈ అద్భుత కట్టడాన్ని చూసేందుకు సాధారణ రోజుల్లోనూ సందర్శకులు వస్తుండటం గమనార్హం.

# సులేమాన్ నగర్ డివిజన్ నూతన బీఆర్ఎస్ కమిటీ ఎన్నిక







**నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపిన పి.కార్తీక్ రెడ్డి**

**రాజేంద్రనగర్,డిసెంబర్18** రాజేంద్రనగర్ నియోజకవర్గంలో భారతీయ రాష్ట్ర సమితి పార్టీని బలోపేతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాష్ట్ర బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు పి.కార్తీక్ రెడ్డి అన్నారు. నియోజకవర్గంలో పార్టీ బలంగా ఉందని ఆయన వ్యాఖ్యానించారు.బుధవారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని సులేమాన్ నగర్ డివిజన్ నూతన కమిటీని ప్రకటించారు.ఈ నూతన కమిటీ అధ్యక్షులు మహమ్మద్ జహీరుద్దీన్,ఉపాధ్యక్షులు సయ్యద్ అమీర్,షేక్ అమీర్,ప్రధాన కార్యదర్శి ఎండీ అబ్దుల్ రెహమాన్,సంయుక్త కార్యదర్శి ఎండీ ఇబ్రహీం,ఎండీ మహబూబ్,కార్యదర్శిలు ఎండీ మక్బూల్,ఎండీ దావత్ సాష,ఎండీ అష్రఫ్,స్పోక్స్ పర్సన్ సయ్యద్ షానవాజ్,ఎగ్జిక్యూటివ్ సభ్యులు ఎండీ ఆజం, ఎండీ సలీం,ఎండీ జాకీర్,ఎండీ సర్వర్,ఎండీ ఫయాజ్,ఎండీ మొయిజ్ ఖాన్,ఎండీ అబ్దుల్ లయిక్,దస్తగీర్, జుబేర్, అజీమ్, ఖాదర్ లు ఎన్నికయ్యారు.ఈ మేరకు కార్తీక్ రెడ్డిని నూతన కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి పూలబోక్కేను అందించారు.ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులకు కార్తీక్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ శ్రమించాలని అన్నారు.నూతన కమిటీ అందరినీ కలుపుకొని పోతూ టీఆర్ఎస్ ను బలోపేతం చేయాలని సూచించారు.అనంతరం నూతన అధ్యక్షులు మాట్లాడుతూ. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన పార్టీ అధిష్టానానికి ధన్యవాదాలు తెలిపారు.బీఆర్ఎస్ పార్టీ బలోపేతమే తన ప్రధాన ఏజెండాగా పనిచేస్తానని ఆయన వివరించారు.

## దంతాల ఆరోగ్యంపై దృష్టి పెట్టాలి..

**ఉచిత దంత వైద్య శిబిరంలో డాక్టర్ శ్రీనివాస్ బాబు,డాక్టర్ సంగప్పలు**




**రాజేంద్రనగర్,డిసెంబర్18** విద్యార్థి దశలో దంతాల ఆరోగ్యంపై అవగాహన లేక విద్యార్థులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటారని,వారి ఇబ్బందిని దృష్టిలో ఉంచుకొని రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలను ముమ్మరం చేస్తున్నామని క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ కే. శ్రీనివాస్ బాబు,డాక్టర్ సంగప్పలు అన్నారు.ఆరోగ్య అవగాహన కార్యక్రమంలో భాగంగా రాజేంద్రనగర్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల కోసం తెలంగాణ ఎయిమ్స్, ఐసిఏఆర్ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్ రీసెర్చ్ లతో కలసి విద్యార్థులకు ఉచిత దంత పరీక్ష శిబిరాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులు దంత పరీక్షలు చేయించుకున్నారు.ఈ మేరకు విద్యార్థులకు దంత ఆరోగ్యంపై పెరుగుతున్న ఆందోళనలను పరిష్కరించేందుకు పలు సూచనలు చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ.. విద్యార్థులకు దంత పరిశుభ్రతపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు.నోటి ఆరోగ్యానికి పెద్దపీట వేసేలా విద్యార్థులకు పలు సూచనలు చేశామన్నారు.అందులో భాగంగా రెగ్యులర్ బ్లెస్సింగ్ ఫ్లాషింగ్ సమతుల్య ఆహారం ప్రాముఖ్యత గురించి వివరించామని తెలిపారు.పిల్లలు మన దేశ భవిష్యత్తు వారి ఆరోగ్యానికి అత్యంత ప్రాముఖ్యాన్ని ఇవ్వాల్సిన అవసరం ఉందని అన్నారు.దంత సమస్యలను ముందుగానే గుర్తించి తదనుగుణంగా ఎదురయ్యే సమస్యలను నివారించుకోవచ్చని వారు సూచించారు.ఈ కార్యక్రమంతో రాబోయే రోజుల్లో ఆరోగ్యకరమైన అలవాట్లను పెంపొందించుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు.శిబిరంలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం సంతోషంగా ఉందని,వారు దంతా ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇచ్చేలా తమ వంతు అవగాహనను కల్పించినట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ శేఖర్, ఐసిఏఆర్,ఐఐఎంఆర్,రోటారియన్లు తదితరులు పాల్గొన్నారు.

## శబరిమల యాత్రకు అత్తాపూర్ నుంచి బయలుదేరిన స్వాములు..

**కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ నాయకులు నారగూడెం మల్లారెడ్డి,మోంద్ర కొమురయ్య**




**రాజేంద్రనగర్,డిసెంబర్18** శబరిమలై అయ్యప్ప స్వామి ఆశీస్సులతో మండల దీక్షను పూర్తిచేసుకుని అయ్యప్ప దర్శనానికి బయలుదేరిన స్వాములు సురక్షితంగా తిరిగి రావాలని చేవెళ్ల పార్లమెంట్ బిజెపి కన్వీనర్ నారగూడెం మల్లారెడ్డి,రంగారెడ్డి జిల్లా కార్యదర్శి మోంద్ర కొమురయ్యలు ఆకాంక్షించారు.బుధవారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని అత్తాపూర్ హైదర్గూడ నుంచి మండల దీక్ష పూర్తి చేసుకున్న అయ్యప్ప స్వాములు అత్తాపూర్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు సాబాద విజయకుమార్,కొలను వరదరాజు రెడ్డి, పెంటాల సుధాకర్ రెడ్డి,జయరాజు రెడ్డి,దేవేందర్ స్వాముల ఆధ్వర్యంలో మల్కిదాస్ హనుమాన్ దేవాలయంలో ఇరుముడులు కట్టుకొని శబరిమలై యాత్రకు బయలుదేరి వెళ్లారు.ఈ సందర్భంగా స్వాములు యాత్రను ప్రశాంతకర వాతావరణంలో నిర్వహించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు నందకిషోర్,మేడం మధు,జయానంద రెడ్డి,చనివెల్లి కృష్ణ,శివ,శ్రీశైలం, దేవేందర్,రావుల జగన్, ఐలయ్య, ఆనంద్,కైలా రవీందర్ రెడ్డి,విశ్వనాథరెడ్డి,బి సతీష్,గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## లక్ష్మీగూడలో ఫుట్? పాత్ పై అక్రమణల తొలగింపు..

**ఫుట్? పాత్ లను ఆక్రమిస్తే కఠిన చర్యలు..**
**ఫుట్ పాత్ ఆక్రమణల తొలగింపులో రచ్చ..**





**రాజేంద్రనగర్,డిసెంబర్ 18** ప్రజల సౌకర్యార్థం నిర్మించిన ఫుట్పాత్లను ఆక్రమించి నిర్మాణాలు చేపడితే వాటిని గుర్తించి కూల్చివేయడం జరుగుతుందని రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ కే.రవికుమార్ సూచించారు. రాజేంద్రనగర్ జిహెచ్ఎంసి అధికారులు రోడ్డు ఆక్రమణలపై కొరడా ఝుళిపించారు. బుధవారం లక్ష్మీగూడ నుంచి వాబే కాలనీ కార్గో రోడ్డు వెంబడి రోడ్డు ఇరువైపులా ఫుట్పాత్ల ఆక్రమణలను జెసిపిల సహకారంతో తొలగించారు.సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ కె.రవికుమార్ ఆదేశాల మేరకు జిహెచ్ఎంసి అసిస్టెంట్ సిటీ ప్లానర్ శ్రీధర్ బృందం, మైలార్ దేవులపల్లి పోలీసులతో కలిసి ఈ కూల్చివేతలను చేపట్టారు.భారీ బందోబస్తు నడుమ ఫుట్పాత్ అక్రమణలను నెలమట్టం చేశారు.ఈ నేపథ్యంలో స్థానికులకు, అధికారులకు మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది.అధికారితో వాగ్వివాదానికి దిగి,విధి నిర్వహణలో ఉన్న అధికారులపై ప్రజలు నానా హంగామా సృష్టించారు.పోలీసులు కూల్చివేతలకు అడ్డుగా వస్తున్న వారిని పక్కకు పంపించి యధావిధంగా కూల్చివేతలను కొనసాగించారు.ఈ సందర్భంగా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ కె.రవికుమార్ మాట్లాడుతూ... లక్ష్మిగూడ నుంచి వాంబే కాలనీకి వెళ్లే రోడ్డుకు ఇరువైపుల ఫుట్పాత్లు పూర్తిగా ఆక్రమణలకు గురైయ్యాయన్నారు.దీంతో వాహనాదారులు, పాదాచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.గంటల తరబడి ట్రాఫిక్ లో ఉండాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకోని ఫుట్పాత్లను ఆక్రమించిన వాటిని పూర్తిగా నెలమట్టం చేశామన్నారు.మరోసారి ఆక్రమణలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.మరికొన్ని నిర్మాణాలకు కూడా రెండు రోజుల సమయం ఇచ్చామని ఆ రెండు రోజుల్లో వారంతట వారే కూల్చి వేసుకుంటే మంచిదని లేకుంటే మరోసారి కూల్చివేతలు తప్ప ఉన్నారు. కూల్చివేసిన స్థానంలో మరోసారి డబ్బాలు నిర్మాణం చేస్తే క్రిమినల్ కేసులను చేస్తామని హెచ్చరించారు.

**కూల్చివేతలకు సమయం ఇవ్వాలి..**
**- రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్.**

మైలార్ దేవులపల్లి డివిజన్ లక్ష్మీ గూడలో జరుగుతున్న ఫుట్పాత్ల తొలగింపు విషయాన్ని తెలుసుకున్న రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ సంఘటన స్థలానికి చేరుకున్నారు.ఈ సందర్భంగా స్థానికులు,అధికారులతో ఎమ్మెల్యే మాట్లాడారు.ఫుట్పాత్ల అక్రమణల తొలగింపు కోసం సమయం ఇవ్వాలన్నారు.ఇప్పటికప్పుడు తొలగిస్తామంటే వారు వారి సమాన్లు ఎక్కడ పెట్టుకుంటారన్నారు.తగిన సమయం ఇస్తే వారే వాటిని తొలగించుకుంటారని తెలిపారు

## తెలంగాణ నూతన హైకోర్ట్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం అనుమతులు మంజూరు..

**100 ఎకరాల్లో తెలంగాణ నూతన హైకోర్ట్..**
**రూ.2583 కోట్లు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు..**
**వచ్చేనెలలో టెండర్లు..**




**రాజేంద్రనగర్,డిసెంబర్ 18** తెలంగాణ నూతన హైకోర్ట్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసింది. హైదరాబాద్ నగర శివారులోని రాజేంద్ర నగర్ లోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయానికి చెందిన100 ఎకరాల్లో ఈ నూతన హైకోర్ట్ ను నిర్మించనున్నారు.దీని నిర్మాణానికి మొత్తం రూ.2583 కోట్లు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.ఇందులో సివిల్ పనుల కోసం రూ.1980 కోట్లు,మిగిలిన పనుల కోసం రూ.603 కోట్లు ఖర్చు చేయనున్నారు. కాగా ఈ పనుల నిర్మాణాలకు వచ్చేనెలలో టెండర్లు పిలవనున్నట్టు సమాచారం..

# రంగంపేటలో ఘనంగా తిరుమల రైస్ మిల్ ప్రారంభం

**అంగరంగ వైభవంగా శ్రీనివాసుని కళ్యాణం**

**కొల్చారం,డిసెంబర్18(సూర్య రేఖ)** గోవిందా గోవిందా శ్రీనివాస గోవిందా అంటూ వందలాది మంది వెంకటేశ్వర స్వామి కీర్తనలతో రైస్ మిల్ ప్రాంగణమంతా మార్మోగింది. వాణిజ్య వ్యాపార కేంద్రమైన రంగంపేటలో నూతనంగా నిర్మించిన తిరుమల రైస్ మిల్లును సత్యనారాయణ స్వామి వ్రతంతో పాటు వెంకటేశ్వర స్వామి కళ్యాణం జరిపి,ప్రత్యేక పూజలు నిర్వహించి అంగరంగ వైభవంగా ప్రారంభించారు. ముప్పిడి కృష్ణ స్వగృహం ప్రక్కన నిర్మించిన మిల్లులో తిరుపతి నుంచి విచ్చేసిన వేద పండితులు,గ్రామ పురోహితులు నాగరాజు శర్మ మంత్రోచ్ఛరణల మధ్య గణపతి పూజ చేపట్టి వెంకటేశ్వర స్వామి పంచామృత అభిషేకం,సహస్రనామ పూజ మహా అలంకరణ,తీర్థ ప్రసాద వితరణ అనంతరం అన్న ప్రసాద వితరణ చేశారు.అతిథులను ముప్పిడి కృష్ణ దంపతులు ఈ సందర్భంగా సత్కరించారు.వెంకటేశ్వర స్వామి పాటలతో మారుమ్రోగింది.అభ్యంతం ఆధ్యాత్మికత ఉట్టిపడేలా దేవతా మూర్తుల ఉత్సవ విగ్రహాలతో ప్రాంగణం మొత్తం శోభాయమానంగా తీర్చిదిద్దారు.ప్రత్యేక పూజారులు శ్రీనివాస్ ను కళ్యాణం కార్యక్రమాన్ని ఉదయం ప్రారంభమై మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్విరామంగా కొనసాగింది.ప్రత్యేకమైన మండపం ఏర్పాటు చేసి సర్వాంగా సుందరంగా రంగురంగుల పువ్వులతో అలంకరించారు.ముందుగా శ్రీ



విఘ్నేశ్వర చిత్రపటాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి విగ్రహానికి పాలాభిషేకం, నెయ్యాభిషేకం నిర్వహించారు.ప్రత్యేక పూజలు నిర్వహించారు.అత్యధిక సంఖ్యలో భక్తులు కార్యక్రమానికి హాజరై తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సివిల్ సప్లై అధికారి హరికృష్ణ,జిల్లా మార్కెటింగ్ అధికారి శ్రీనివాస్ రెడ్డి,జిల్లా రారైస్ మిల్ అసోసియేషన్ అధ్యక్షులు రాష్ట్ర వైస్ కార్యదర్శి వీరేశం,మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు వెంకటేశం,మానస శ్రీనివాస్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ అల్లు మల్లారెడ్డి,వేణు,జిల్లా అధ్యక్షులు స్టేట్ సెక్రటరీ వీరేశం,వెంకట్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, పురుషోత్తం, అశోక్,గౌత శేఖర్, నాగరాజు,రాగం సిద్దేశం, రమేష్, వేణు, శ్రీనివాస్, బబ్లూ, వివిధ పార్టీల నాయకులు,ప్రజా ప్రతినిధులు, భారీ సంఖ్యలో అయ్యప్ప స్వాములు,అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజల భద్రత ప్రధాన లక్ష్యం





**ఎలాంటి సంఘటన జరిగిన వెంటనే సంఘటన స్థలానికి చేరుకునేలా క్విక్ రెస్పాన్స్ టీం**

**శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు**

**జిల్లా ఎస్పీ డి.ఉదయ్ కుమార్ రెడ్డి**


**మెదక్,డిసెంబర్18(సూర్య రేఖ)** మెదక్ జిల్లా పరిధిలోని ప్రజలకు పోలీసులు నిరంతరం అందుబాటులో ఉంటూ చట్ట పరిధిలో ప్రజల సమస్యలను పరిష్కారం చేస్తూ ప్రజల భద్రత ప్రధాన లక్ష్యంగా పని చేస్తున్నారని ఎస్పీ డి.ఉదయ్ కుమార్ రెడ్డి అన్నారు.జిల్లా ఎస్పీ డి.ఉదయ్ కుమార్ రెడ్డి జిల్లాలోని నాలుగు క్విక్ రెస్పాన్స్ టీంలతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి అత్యవసర పరిస్థితులలో పోలీసు యంత్రాంగం తీసుకోవాల్సిన చర్యలను గురించి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి.ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ..జిల్లా పరిధిలోని సామాన్యుడిని దృష్టిలో పెట్టికొని వారికి భరోసా కలిగించే విధంగా పోలీసింగ్ వుంటుందని,శాంతి భద్రతల విషయంలోనూ కఠినంగా ఉంటామని,ఎవరైనా శాంతి,భద్రతలకు విఘాతం కలిగిస్తే సహించేది లేదని,కఠిన చర్యలు తప్పవని, విద్వేషాలను రెచ్చగొట్టేవారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామన్నారు.జిల్లాలో నేరాల నియంత్రణ, అదుపునకు,నేరాల గుర్తింపు, శాంతి, భద్రతల సంరక్షణకు ప్రతి ఒక్కరి సహకారం అవసరమని అన్నారు.ఇందుకు అనుగుణంగా జిల్లాలో నాలుగు క్విక్ రెస్పాన్స్ టీంలు కేటాయించడం జరిగిందని ఎస్పీ డి.ఉదయ్ కుమార్ రెడ్డి వివరించారు.ఇందులో బాగంగా క్విక్ రెస్పాన్స్ టీం బలగాలను విస్తృతంగా వినియోగించి లా అండ్ ఆర్డర్ నిర్వహించడంలో, ఏదైనా నిరసనలకు వెంటనే స్పందించడంలో,ఈ కీలక సమయంలో పౌరుల భద్రతను నిర్ధారించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని తెలిపారు. జిల్లాలో ఏదైనా అత్యవసర పరిస్థితి,చట్టవిరుద్ధ కార్యకలాపాలు సంభవిస్తే వెంటనే స్పందించేందుకు క్విక్ రెస్పాన్స్ టీం బలగ బృందాలు వ్యూహాత్మకంగా నివారించడానికి కేటాయించబడ్డాయని వివరించారు. ఎవరైనా చట్టవిరుద్ధ కార్యకలాపాలను నిర్వహిస్తుంటే వెంటనే సమీప పోలీస్ స్టేషన్ కు,డయల్ 100,పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712657888 కు తెలుపాలన్నారు.ప్రజలందరూ కలసికట్టుగా శాంతి,భద్రతల పరిరక్షణ కోసం సహకరించాలని కోరారు.

# అపర్ణ స్కూల్ ఆఫ్ ఎక్స్ లెన్సీకి నోటీసులు

**గండిపేట్,డిసెంబర్18** మణికొండ మున్సిపాలిటీలో శ్రీరామ్ నగర్ పరిధిలో అపర్ణ స్కూల్ ఆఫ్ ఎక్స్ లెన్సీ నిబంధనలకు విరుద్ధంగా ఉన్న స్కూల్ స్కూల్ యాజమాన్యంకు నోటీసులు ఇచ్చినట్లు మండల విద్యాశాఖ అధికారి విజయ్ కుమార్ కుమార్ తెలిపారు.ఈ మేరకు పోలీసులు స్కూల్ యాజమాన్యం తీరుపై ఆగ్రహం వ్యక్తంచేశారు.నిబంధనలు ప్రకారం గ్రౌండ్ ఫ్లోర్ ప్లస్ అప్పర్ 2 ఫ్లోర్ అనుమతులే ఉండగా స్కూల్ యాజమాన్యం అదనంగా మరో భారీ షెడ్ నిర్మాణం చేపట్టారన్నారు.దీంతో కంగు తిన్న కాలనీ వాసులు ఆందోళన చెందుతున్నారు.ఈ కాలనీలో ఒక ప్లే స్కూల్ తరగతి గదిలో ఏసీ రూమ్ లో షాక్సరిట్ వల్ల విద్యార్థులు ఇబ్బంది పడ్డారని,స్కూల్ యాజమాన్యం సెల్లర్ లో క్లాస్ నడిపిస్తూ విద్యార్థులు ఇబ్బందులు పెడుతున్నారన్నారు.ఏది ఏమైనా విద్యార్థులు స్కూల్ లో చాలా ఇబ్బందులు పడుతున్నారని వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని స్కూల్ యాజమాన్యం ధన దాహానికి విద్యార్థుల భవిష్యత్ దృష్ట్యా యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరారన్నారు. మణికొండ మున్సిపల్ కమిషనర్ కూడా ఈ స్కూల్ యాజమాన్యంపై షెడ్ నిర్మాణంపై నోటీస్ జారీ చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం



ప్రతి పాఠశాల ఏర్పాటుకు ముందు అగ్నిమాపకశాఖ నుంచి ఫైర్ సర్టిఫికెట్ పొందాలన్నారు.సంబంధిత శాఖ అధికారులు అనుకూలతను పరిశీలించి అనువుగా ఉంటేనే ధ్రువీకరించాలని,కానీ కొన్ని నిబంధనలకు అనుగుణంగా లేకపోయినా రాజకీయ ఒత్తిళ్లు,పలుకుబడితో అటు,ఇటుగా ఉన్నా అనుమతులు ఇచ్చారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. తరువాత రెన్యువల్ సమయంలో కూడా కేవలం పేపర్ల



ఆధారంగానే సర్టిఫై చేస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. అపార్టుమెంట్లు,ఇరుకైన సముదాయాల్లో పాఠశాలలను నిర్వహిస్తున్నట్లు తమ దృష్టికి వస్తే పరిశీలిస్తామన్నారు. నిబంధనలు పాటించకుండా పాఠశాలలు నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని,ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ఎవరు కూడా పాఠశాలలను నిర్వహించకూడదని సూచించారు.

## శబరిమల దైవదర్శనానికి వెళ్లి తిరిగి వస్తుండగా ఇద్దరు మృతి..ఇద్దరికీ తీవ్ర గాయాలు

**మైలార్ దేవులపల్లి డివిజన్ లో విషాదచాయలు..**





**రాజేంద్రనగర్,డిసెంబర్ 18** శబరిమల దైవదర్శనానికి వెళ్లి తిరిగి వస్తుండగా ఇద్దరు ఆర్ఎంపీ డాక్టర్లు మృతి చెందగా మరో ఇద్దరు ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు.ఈ ప్రమాదం తమిళనాడులో జరిగిన రోడ్డు ప్రమాదంలో రాజేంద్రనగర్ మైలార్ దేవులపల్లి డివిజన్ కు చెందిన ఇద్దరు వ్యక్తులు దుర్మారణం చెందారు. వివరాలకు వెళ్తే...బాబుల్ రెడ్డి నగర్ ప్రాంతానికి చెందిన ఆర్ ఎం పీ డాక్టర్ పోతన్న (50 ) బుద్వేల్ రైల్వే స్టేషన్ శ్రీరామ్ నగర్ కాలనీకి చెందిన ఆర్ ఎంపీ డాక్టర్ సీతారాం నాయక్(50),తో పాటు ఆయన కుమారుడు చరణ్,స్నేహితుడు అదే ప్రాంతానికి చెందిన శివకుమార్ గౌడ్ (50) తో కలిసి ఈనెల 16న తమ సొంత కారులో శబరిమల అయ్యప్ప స్వామి దర్శనానికి వెళ్లారు.దైవ దర్శనం చేసుకుని తిరిగి వస్తుండగా బుధవారం తెల్లవారు జామున తేనీ దేవదాన తట్టి అనే ప్రాంతంలో ఎదురుగా వెళ్తున్న బొలెరో వాహనానికి ఢీకొన్నారు.ఈ ప్రమాదంలో డాక్టర్ పోతన,డాక్టర్ సీతారాం నాయక్ అక్కడికక్కడే దుర్మరణం చెందారు.శివకుమార్ గౌడ్ కు తీవ్ర గాయాలయ్యాయి.చరణ్ మదురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.బుద్వేల్ రైల్వే స్టేషన్ ప్రాంతం నుంచి స్థానిక కాంగ్రెస్ నాయకులు దత్తుతో పాటు మరి కొంతమంది తమిళనాడుకు బయలుదేరి వెళ్లారు.మదురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వీరి పరిస్థితి విషమంగా ఉందని డాక్టర్లు తెలిపారు. మైలార్ దేవులపల్లి డివిజన్ ప్రాంతానికి చెందిన ఇద్దరు మృతి చెందడంతో స్థానికంగా విషాదచాయలు అలముకున్నాయి.

## గండిపేట్ ఎఫ్‌టీఎల్ నిర్ధారణలో అక్రమాలు.. గుర్తించిన హైడ్రా



**గండిపేట్,డిసెంబర్ 18** రాజేంద్రనగర్ గండిపేట్ ఎఫ్‌టీఎల్ నిర్ధారణలో అక్రమాలు జరిగినట్లు నీటిపారుదల శాఖ,హైడ్రా అధికారుల తనిఖీల్లో వెలుగుచూసింది. ఆక్రమణదారులకు సహకరిస్తూ ముగ్గురు నీటిపారుదల శాఖ అధికారులు ఎఫ్‌టీఎల్ మ్యాప్‌లో మార్పులు చేసినట్లు గుర్తించారు.ఈ మేరకు సదరు అధికారులపై చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రభుత్వానికి హైడ్రా సిఫారసు చేసింది. ఉస్మాన్‌సాగర్ ఎఫ్‌టీఎల్‌లో చోటుచేసుకున్న మార్పులను సరిదిద్దుతున్నట్లు హైడ్రా కమిషనర్ రంగనాథ్ వెల్లడించారు.

## గగన్ పహాడ్ ఏఈ రవీందర్ ను కలిసిన నూతన 1104 యూనియన్ కార్యదర్శి అజీమ్



**రాజేంద్రనగర్,డిసెంబర్ 18** రాజేంద్రనగర్ విద్యుత్ డివిజన్ ఉద్యోగుల 1104 యూనియన్ కార్యదర్శిగా మరోసారి ఎన్నికైన మహమ్మద్ అజీమ్ బుధవారం మర్యాద పూర్వకంగా గగన్ పహాడ్ అసిస్టెంట్ ఇంజనీర్ రవీందర్ ని కలిశారు.ఈ సందర్భంగా అసిస్టెంట్ ఇంజనీర్ రవీందర్,నూతన కార్యదర్శి మహమ్మద్ అజీమ్ ను శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఫోర్ మెన్ గౌస్,లైన్ ఇన్స్పెక్టర్ తాజుద్దీన్, శ్రీశైలం, మహేష్, శివప్రసాద్ లు పాల్గొన్నారు.

## క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ బిజెఎంసి మేయర్ ఎం.లతా ప్రేమ్ గౌడ్



**గండిపేట్,డిసెంబర్ 18** క్రిస్మస్ పండుగ వేడుకల్లో బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ బిజెఎంసి మేయర్ ఎం.లతా ప్రేమ్ గౌడ్ పాల్గొన్నారు.కిస్మాతపూర్ రాక్ చర్చిలో ఇండిపెండెంట్ బాప్టిస్ట్ చర్చిలో సోమవారం క్రిస్మస్ సందర్భంగా జరిగిన ప్రార్ధనలో పాల్గొని ప్రభు ఆశీర్వాదాన్ని అందుకున్నారు.అనంతరం క్రిస్మస్ కేక్ కట్ చేసి సంబరాలు ప్రారంభించారు.ఈ సందర్భంగా బిజెఎంసి మేయర్ ఎం.లతా ప్రేమ్ గౌడ్ మాట్లాడుతూ...ప్రపంచంలోనే అతిపెద్ద పండుగ క్రిస్మస్ అని ప్రపంచ వ్యాప్తంగా క్రిస్మస్ సంబరాలు జరుపుకుంటున్నారని పేర్కొన్నారు.క్రిస్మస్ పండుగ సందర్భంగా ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని ఆ యేసుక్రీస్తు ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ లోని అన్ని వర్గాల వారు ఆనందంగా ఉండే విధంగా తాను పనిచేస్తానని పేర్కొన్నారు.ఎవరికి ఏ అవసరం వచ్చినా తాను ఉంటానని నమ్మకాన్ని మీ అందరికీ కల్పిస్తున్నట్లు వెల్లడించారు.ఈ సందర్భంగా

సూర్య

గురువారం 19 డిసెంబర్ 2024

# ఏసీబీ చేతికి అస్త్రం

## ఏ క్షణంలోనైనా కేటీఆర్ మీద విచారణ, అరెస్టుకు ఛాన్స్!

ఫార్ములా ఈ-రేస్ విచారణ కొరకు తెలంగాణ సీఎస్? ఏసీబీకి లేఖ రాశారు. నిధుల దుర్వినియోగం పై విచారణ జరపాలని కోరారు. ఈ మేరకు గవర్నర్ అనుమతి ఇచ్చిన లేఖను జత చేశారు. దీంతో ఈ కేసులో విచారణ షురూ కానుంది. ఈ కేసులో కేటీఆర్ ను విచారించే అవకాశం ఉంది.ఫార్ములా-ఈ రేసు వ్యవహారంపై విచారణ జరిపేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధమైంది. ఈ కేసులో కేటీఆర్‌పై విచారణ జరిపేందుకు ఇటీవలనే గవర్నర్ అనుమతి ఇవ్వటంతో?విచారణ ప్రక్రియ షురూ అయ్యే అవకాశం ఉంది. ఇందులో భాగంగా?. ఈరేసు వ్యవహారంపై విచారణ కోరుతూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏసీబీకి లేఖ రాశారు. గవర్నర్ అనుమతి లేఖను కూడా ఇందుకు జత చేశారు.సీఎస్ లేఖ రాయటంతో ఏసీబీ విచారణ షురూ చేయనుంది. ప్రాథమికం ఆధారాల ఆధారంగా ఎఫ్ఐఆర్ నమోదు చేసి? పూర్తిస్థాయిలో దర్యాప్తు చేసే అవకాశం ఉంది. ఫార్ములా ఈరేస్ కేసులో రూ. 50 కోట్లకుపైగా నిధులు దారి మళ్లియాని ప్రభుత్వం ఆరోపిస్తోంది. అధికార దుర్వినియోగం జరిగిందని? ఈ మొత్తం వ్యవహారంపై విచారణ జరిపించాలని నిర్ణయించింది. ఇందుకు కేబినెట్ కూడా గ్రీన్ సిగ్నల్ ఇవ్వటంతో? ఫార్ములా ఈరేసు కేసు ఏసీబీకి చేతుల్లోకి వెళ్లనుంది.నిజానికి ఈ వ్యవహారంలో జరిగిన చెల్లింపులపై ఇప్పటికే పురపాలక శాఖ ఏసీబీకి ఫిర్యాదు చేసింది. హెచ్ఎండీఏ ఒప్పందం, ఆర్‌బీఐ అనుమతి లేకుండా రూ.46 కోట్ల మేర విదేశీ కరెన్సీ చెల్లించడం వంటి అంశాలను ఏసీబీ దృష్టికి తీసుకెళ్లింది. పురపాలకశాఖ అప్పటి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్‌కుమార్ తో పాటు మరికొందరు అధికారుల పేర్లను కూడా ప్రస్తావించింది. ఇక అప్పుడు మంత్రిగా కేటీఆర్ ఉన్నారు. దీంతో ఆయన పేరును కూడా పేర్కొంది. అధికారులపై విచారణకు అనుమతి ఉన్నప్పటికీ? కేటీఆర్ పై విచారణ జరిపేందుకు గవర్నర్ అనుమతిని కోరింది. ఇందుకు ఇటీవలే గ్రీన్ సిగ్నల్ రావటంతో?. సీఎస్ ఏసీబీకి లేఖ రాశారు.హైదరాబాద్‌లో ఫార్ములా ఈ రేసు వ్యవహారంలో హెచ్ఎండీఏ ఒప్పందం చేసుకోవడం, ఆర్‌బీఐ అనుమతి లేకుండా విదేశీ కరెన్సీ చెల్లించడంపై పురపాలకశాఖ ముఖ్య కార్యదర్శి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. అయితే మాజీ మంత్రి కేటీఆర్‌పై కేసు నమోదు చేయడానికిగానూ గవర్నర్‌ను ప్రభుత్వం అనుమతి కోరింది. దాదాపు నెల రోజుల తరువాత గవర్నర్ అనుమతి ఇవ్వడంతో కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్‌కు కీలకమైన కేటీఆర్‌ను విచారించేందుకు సిద్ధమైంది. మరోవైపు అసెంబ్లీ



సమావేశాలు పొడిగించాలని, సాధ్యమైనన్ని అంశాలపై చర్చించే దమ్ముందా అని కేటీఆర్ సవాల్ విసిరిన గంటల వ్యవధిలో సీఎస్ నుంచి ఏసీబీకి బీఆర్ఎస్ నేతను విచారించేందుకు రంగం సిద్ధమైంది.

**అరెస్ట్ ప్రచారం సమయంలో ఢిల్లీకి వెళ్లిన కేటీఆర్**

తనను అరెస్ట్ చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పటినుంచో ఎదురుచూస్తోందని, అక్రమ కేసుల్లోనైనా సరే తనను జైల్లో పెట్టే అవకాశం ఉందని కేటీఆర్ ఇదివరకే పలుమార్లు ప్రస్తావించారు. తన మీద ఫార్ములా కార్ రేసులో ఆరోపణలు వచ్చిన సమయంలో కేటీఆర్ ఢిల్లీకి వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వంపై, సీఎం రేవంత్ రెడ్డిపై ఫిర్యాదు చేయడం తెలిసిందే. కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ కట్టర్‌ను కలిసి అమృత్ టెండర్లలో అవకతవకలు జరిగాయని కేంద్రం దృష్టికి తీసుకెళ్లారు. సీఎం రేవంత్ రెడ్డి అధికార దుర్వినియోగంపై విచారణ చేపట్టాలని గతంలో లేఖ రాసిన కేటీఆర్, అనంతరం నేరుగా ఢిల్లీకి వెళ్లి కేంద్ర మంత్రికి ఫిర్యాదు చేశారు. కేటీఆర్ ఢిల్లీ పర్యటనను కాంగ్రెస్ తమకు అనుకూల ప్రచారం చేసుకుంది. తనను కాంగ్రెస్ ప్రభుత్వం అరెస్ట్ చేయకుండా కాపాడాలని కేంద్ర ప్రభుత్వాన్ని, బీజేపీ పెద్దలను సాయం కోరేందుకు కేటీఆర్ ఢిల్లీకి వెళ్లారని హస్తం పార్టీ నేతలు ఆరోపించారు.

**ఫార్ములా ఈరేసింగ్ వ్యవహారం**

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హైదరాబాద్ వేదికగా ఫార్ములా ఈ రేసింగ్ ఈవెంట్ నిర్వహించింది. ఈ మేరకు విదేశీ సంస్థతో ఒప్పందం చేసుకుంది.

2023లో తొలిసారిగా ట్యాంక్ బండ్ పై భారీ ఏర్పాట్లు చేసి ఈవెంట్ నిర్వహించారు. 2023 ఫిబ్రవరి 11న నిర్వహించిన మొదటి ఫార్ములా-ఈ కార్ల పోటీకి మంచి స్పందన కూ?డా వచ్చింది. ఇది సక్సెస్ కావటంతో 2024 ఫిబ్రవరి 10న మరోసారి(సెషన్-10) నిర్వహించేందుకు ఫార్ములా-ఈ ఆపరేషన్(ఎఫ్ఈవో)తో పురపాలక పట్టణాభివృద్ధి సంస్థ (ఎంఏయూడీ) 2023 అక్టోబరులో ఒప్పందం కుదుర్చుకుంది. ఇందుకు హెచ్ఎండీఏ రూ.55 కోట్లు ఎఫ్ఈవోకు చెల్లించింది.

రెండోసారి ఈవెంట్ జరగాల్సి ఉండగా.. అప్పటికే రాష్ట్రంలో అధికార మార్పిడి జరిగింది. కాంగ్రెస్ అధికారంలోకి రావటంతో ఈ ఒప్పందాన్ని రద్దు చేసింది. ఎఫ్ఈవోకు చెల్లించిన రూ. 55 కోట్లపై విచారణకు ఆదేశించింది.

ఆర్థిక శాఖ నుంచి ముందస్తు అనుమతి తీసుకోకుండానే ఈ డబ్బులను చెల్లించారని సర్కార్ గుర్తించింది. విదేశీసంస్థకు నిధుల బదిలీ ప్రక్రియలో కూడా ఆర్బీఐ నిబంధనలు పాటించకుండా వ్యవహరించినట్లు ప్రాథమికంగా గుర్తించటంతో ఈ మొత్తం వ్యవహారపై దర్యాప్తునకు ఆదేశించింది.

ఇప్పటికే ఈ కేసులోని అధికారుల పాత్రపై దర్యాప్తునకు అనుమతి రాగా? అప్పటి మున్సిపల్ మంత్రిగా ఉన్న కేటీఆర్ పై విచారణ జరపాలని సర్కార్ నిర్ణయించింది. ఇందులో భాగంగా గవర్నర్ అనుమతి కోరగా.. ఇటీవలే అనుమతి వచ్చింది.

గవర్నర్ నుంచి అనుమతి రావటంతో ఈరేసు వ్యవహారంపై విచారణ కోరుతూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏసీబీకి లేఖ రాశారు. గవర్నర్ అనుమతి లేఖను కూడా ఇందుకు జత చేశారు.

ఈ కేసు వ్యవహారంపై కేటీఆర్ పలుమార్లు స్పందించారు. ఈ-రేస్‌కు కోసం ప్రభుత్వం తరపున చేసిన ఖర్చు కేవలం రూ. 40 కోట్లు మాత్రమే అని? కానీ హైదరాబాద్‌కు వచ్చిన ప్రయోజనం రూ. 700 కోట్లు అని క్లారిటీ ఇచ్చారు. ఈ-రేస్‌ను ప్రభుత్వం తరఫున కార్యక్రమంగా హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను పెంచేందుకు రూ. 55 కోట్లు ఖర్చు చేశామని కూడా చెప్పుకొచ్చారు. ఇందులో అరవింద్ కుమార్ తప్పు ఏం లేదని? నేను ఈ మొత్తానికి బాధ్యత తీసుకుంటానని కూడా స్పష్టం చేశారు.

విదేశీ సంస్థకు హెచ్ఎండీఏ బోర్డు, ఆర్థిక శాఖ, ఆర్బీఐల అనుమతి తీసుకోకుండానే నేరుగా రూ.55 కోట్లు చెల్లించడంపై ప్రభుత్వం ప్రధానంగా దృష్టి పెట్టింది. అయితే ఏసీబీ విచారణలో పూర్తిస్థాయిలో అసలు విషయాలు బయటకు వచ్చే అవకాశం ఉంది.

ఈ కేసులో ప్రాథమిక విచారణలో లభించే ఆధారాల తర్వాత ఏసీబీ లోతుగా దర్యాప్తు చేసే అవకాశం ఉంది. ఈ కేసులో కేటీఆర్ తో పాటు అప్పటి అధికారులను విచారించే అవకాశం ఉంది.

# అర్హులైన పేదలందరికీ ఇండ్లు కట్టించి ఇవ్వాలి

**సిపిఐ నేతలు చెన్న విశ్వనాథం, సుతారి రాములు**

**కోరుట్ల :** పట్టణంలోని అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వం ఇండ్ల స్థలాలు ఇచ్చి ఇండ్లు కట్టించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని సిపిఐ నేతలు చెన్న విశ్వనాథం, సుతారి రాములు కోరారు.. బుధవారం రోజున సి ప్రభాకర్ భవన్లో ఆరులైన పేదలందరికీ ఇండ్లు కట్టించి ఇవ్వాలని,ఇండ్లు లేని నిరుపేదలతో ఆర్డీవో కార్యాలయం వరకు ప్రదర్శనగా వెళ్లి సబ్ కలెక్టర్ కు వినతి పత్రం అందించారు.. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడు తూ ప్రభుత్వపరంగా ఇందిరమ్మ ఇండ్ల పేరున సర్వే నిర్వహిస్తు న్నందున సరియైన లబ్ధిదారులను ఎంపిక చేయుటలో నిర్లక్ష్యం చేయవద్దని,సర్వే పారదర్శకంగా ఉండాలని వివరించారు.గత ప్రభుత్వంలో హాయంలో ప్రతి వార్డులో మాజీ ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు సర్వే జరిపి 1,500 మంది అరులైన వారు ఉన్నారని వారి సర్వేలో తేల్చి చెప్పారు. వారందరికీ డబుల్ బెడ్ రూమ్ లు ఇస్తామని కేవలం డ్రా తీసి 80 మంది వరకే ఇచ్చేసి చేతులు దులుపు కున్నారన్నారు. ఆ ప్రభుత్వ వ్యతిరేకతతో పేద ప్రజలు ఓట్లతో తగిన విధంగా గుణపాఠం చెప్పారని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ఇందిరమ్మ ఇండ్ల పేరున సర్వే జరిపి ఇండ్లు కట్టించి ఇస్తామని స్థలము ఉంటే ఐదు లక్షలు ఆర్థిక సాయం ఇస్తామని ప్రకటించిందని, సంవత్సరం గడిచిన ఇంతవరకు సరియైన లబ్ధిదారులు గుర్తించుటలో ప్రభుత్వం విఫలం చెందారని పేర్కొన్నారు. సిపిఐ పట్టణ శాఖ ఆధ్వర్యంలో పట్టణంలో ఉన్నటువంటి పేదలందరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, తాము గుర్తించిన వారికి అర్హులైన పేదలుగా సర్వే జరిపి ఇండ్లు ఇవ్వాలని కోరారు. ప్రధానంగా పట్టణంలోని ఏసుకొని గుట్ట, అర్బన్ కాలనీ, మాదాపూర్ రోడ్డు కాలనీ, నక్కల గుట్ట కాలనీ,అల్లా




మియగుట్ట, బీసీ కాలనీ లలో చాలామందికి గత ప్రభుత్వాలు పట్టాలి ఇచ్చి వదిలేశారని, పట్టాలు తీసుకున్నవారు అక్కడ ఇండ్లని కొంతమంది నిర్మాణం చేయకుండా అమ్ముకుంటున్నరన్నారు. కాబట్టి ఆ కాలనీలలో సమగ్ర సర్వే జరిపి ఇండ్లు కోసం ఎదురుచూస్తున్న వారందరికీ ఆ స్థలములను అర్హులైన పేదలకు కట్టుకొనుటకు పట్టాలు ఇవ్వాలన్నారు.. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి వెన్న సురేష్, మాజీ కార్యదర్శి ఎద్దండి భూమయ్య, సిపిఐ సీనియర్ నాయకులు ఎండి మౌలానా, జిల్లా కార్యవర్గ సభ్యులు మునుగోరి హనుమంతు, ఎస్ దేవదాస్ రామిల్ల రాంబాబు, పట్టణ కార్యదర్శి ఏ న్నం రాధా, సాంబార్ మహేష్, అందే రామయ్య, ఎండి సమీర్, తదితరులు పాల్గొన్నారు..

# బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలి

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్ :** బాల్య వివాహ్ ముక్త్ భారత్ అవగాహన ముగింపు కార్యక్రమం మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల్య వివాహ నిర్మూలన అధికారులతో బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాల్యవివాహాలు చేస్తే కుటుంబ సభ్యులపై, వివాహాలు జరిపించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలో ఈ సంవత్సరం అధికారులు నిలిపివేసిన 15 బాల్య వివాహాలకు సంబంధించి ప్రస్తుత పరిస్థితిపై నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరిపించినా, ప్రోత్సహించినా వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. బాల్య వివాహ నిర్మూలన అధికారులుగా ఉన్న ఆర్డీవోలు, ఎమ్మార్వోలు, పంచాయతీ కార్యదర్శులు తమ పరిధిలో బాల్య వివాహాలు జరగకుండా చూడాలని ఆదేశించారు. 




'బాల్య వివాహ రహిత భారతదేశం, కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకోవడం హర్షణీయమన్నారు. బాలల హక్కులు కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. బాల్య వివాహాల నిర్మూలనకు ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమంలో అధికారులతో పాటు ఉపాధ్యాయులు, అంగన్ వాడీలు,ఆశా వర్కర్లు, ప్రజలు భాగస్వామ్యం కావాలని సూచించారు బాల్ వివాహ్ ముక్త్ భారత్' కోసం క్షేత్ర స్థాయిలో ప్రచారం చాలా ముఖ్యమన్నారు. స్వచ్ఛంధ సంస్థలు, అధికార యంత్రాంగం కలసి పని చేస్తే బాల్య వివాహాలు పూర్తిగా నిర్మూలించవచ్చని తెలిపారు. చైతన్యంతోనే ఈ బాల్య వివాహాల నిర్మూలన సాధ్యమన్నారు. బాల్య వివాహాల విషయంలో బాలికలు బలి అవుతున్నారని అభిప్రాయపడ్డారు. బాల్య వివాహాల నిర్మూలనకు ఇదివరకే ఉన్న విలేజ్ చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ విసిపిసి,లను బలోపేతం చేయాలని మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు. వివిధ కమ్యూనిటీల పెద్దలతో సమావేశం ఏర్పాటు చేసి బాల్యవివాహాలపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు. బాల్య వివాహాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి అక్కడ చట్ట ప్రకారం తీసుకునే చర్యలను గురించిన సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు.

## ఏడిఈ రమేష్ ను కలిసిన నూతన 1104 యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్



**శంషాబాద్,డిసెంబర్ 18** రాజేంద్రనగర్ విద్యుత్తు డివిజన్ 1104 ఉద్యోగుల సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన శ్రీనివాస్ బుధవారం మర్యాదపూర్వకంగా శంషాబాద్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ రమేష్ ను కలిశారు. ఈ సందర్భంగా ఏడీఈ రమేష్ నూతన వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ విద్యుత్ సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ భాష,రామ్ నరసయ్య తదితరులు పాల్గొన్నారు

## మాజీ ఎమ్మెల్యే అనుచరుల అత్యుత్సాహం,

**కాంగ్రెస్ జెండాలతో ర్యాలీ.. నిలిచిన ఐపీఎస్ పెళ్లి**

కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ ఎమ్మెల్యే కుమార్తె వివాహంలో కాంగ్రెస్ పార్టీ జెండాలతో హంగామా చేయడంతో ఆగ్రహానికి గురైన పెళ్లి కొడుకు.. పెళ్లిని రద్దు చేసుకుంటున్నట్టు ప్రకటించడం కలకం రేపింది. మంగళవారం రాత్రి గుంటూరులో ఈ ఘటన జరిగిందికూతురు పెళ్లిలో కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే అనుచరులు చేసిన హంగామాతో చివరకు పెళ్లి నిలిచిపోయింది. తెలంగాణలోని గద్వాల జిల్లాకు చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే కుమార్తెకు ఏపీలోని పల్నాడు జిల్లాకు చెందిన యువకుడితో పెళ్లి సంబంధం కుదిరింది. వధువు డాక్టర్‌గా పనిచేస్తున్నారు. పెళ్లి కొడుకు గుజరాత్ క్యాడర్ ఐపీఎస్ అధికారిగా పని చే స్తున్నారు. ప్రస్తులం ప్రొబేషన్‌లో ఉన్నారు. పెళ్లి సంబంధం ఖరారైన నేపథ్యంలో మంగళవారం రాత్రి గుంటూరు నగరంలోని ప్రైవేట్ స్కూల్లో పెళ్లి నిర్వహణ కోసం ఏర్పాట్లు చేశారు.ఈ క్రమంలో మంగళవారం యువ ఐపీఎస్ అధికారి వివాహం అర్ధాంతరంగా నిలిచిపోయింది. తెలంగాణకు చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే, ఏఐసీసీ నాయకుడి కుమార్తెతో ఐపీఎస్ అధికారి వివాహానికి మంగళవారం ఏర్పాట్లు చేశారు. గుంటూరు నగరంలోని డాన్ బాస్కో స్కూల్లో ఏర్పాట్లు చేశారు. ఈ క్రమంలో పెళ్లి వేదికకు వద్ద కాంగ్రెస్ పార్టీ జెండాలతో హంగామాతోమాజీ ఎమ్మెల్యే అనుచరులు హడావుడి చేశారు. వివాహానికి ముందు తెలంగాణ సాంప్రదాయం ప్రకారం పట్టాభిపురం మెయిన్ రోడ్డులోని జ్యూట్ మిల్లు నుంచి పెళ్లి జరిగే స్కూల్ వరకు పెళ్లికొడుకుతో ఊరేగింపుగా వెళ్లాలని వధువు బంధువులు చెప్పారు. గుజరాత్ క్యాడర్‌కు చెందిన ఐపీఎస్ అధికారి అయిన పెళ్లి కొడుకు తాను సివిల్ సర్వీసెస్‌లో ఉన్నందున రాజకీయ జెండాలతో హడావుడి చేయడం తగదని పెళ్ళి కుమార్తె తరపు వారికి చెప్పాడు. అయితే అమ్మాయి బంధువులు, మాజీ ఎమ్మెల్యే అనుచరులు దానిని పట్టించుకోకుండా పెళ్లి వేడుక వద్ద కాంగ్రెస్ పార్టీ జెండాలతో హంగామా కొనసాగించారు. దీంతో తీవ్ర ఆగ్రహానికి గురైన పెళ్లి కొడుకు పెళ్ళిని రద్దు చేసుకుంటున్నట్టు ప్రకటించాడు. విషయం తెలియడంతో పెళ్ళికూతురు తల్లి అస్వస్థతకు గురై ఆస్పత్రి పాలైంది. వధువు తల్లికి గుండె పోటు రావడంతో ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. వరుడి ఇంటికి కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి రావడంతో వరుడు గుంటూరు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో భారీ ఎత్తున పోలీసులను మోహరించారు. దీంతో పెళ్లి కొడుకు ఇంటిముందు మంగళవారం రాత్రి పెళ్ళికూతురు బంధువులు ఆందోళనకు దిగారు. మొదట సంప్రదింపుల ద్వారా సమస్య పరిష్కరించేందుకు ప్రయత్నించిన వరుడు పెళ్లికి అంగీకరించలేదు. దీంతో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో వరుడి ఇంటి వద్దకు చేరుకున్నారు. కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే మస్తాన్ వలీ, మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్, సుంకర పద్మశ్రీతో పాటు పలువురు నాయకులు వరుడి ఇంటికి చేరుకుని బుజ్జగించే ప్రయత్నాలు చేశారు. వరుడి తరపున స్థానిక చర్చి పెద్దలు మధ్యవర్తిత్వం వహించారు. అర్థరాత్రి వరకు ఈ చర్చలు కొనసాగాయి. పెళ్లి ఊరేగింపుపై వరుడు అభ్యంతరం వ్యక్తం చేసిన నేపథ్యంలో జరిగిన ఘటనపై వధువు తరపు బంధువులు విచారం వ్యక్తం చేశారు. ఇరుపక్షాల మధ్య చివరకు సయోధ్య కుదరడంతో పెళ్లి చేసుకోడానికి యువ ఐపీఎస్ అధికారి అంగీకరించడంతో కథ సుఖాంతమైంది. బుధవారం ఉదయం పెళ్ళి కార్యక్రమాన్ని నిర్వహించారు.

## నోరు జారిన ఎమ్మెల్యే వివేకానంద..

## మంత్రి శ్రీధర్ బాబు ఆగ్రహం

తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు వాడివేడిగా సాగుతున్నాయి. సభ ప్రారంభ కాగానే విదేశీ విద్యార్థుల స్కాలర్ షిప్‌ల అంశం అసెంబ్లీని కుదిపేసింది. ఈ క్రమంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు.ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తూనే, బిల్లులు క్లియర్ చేయాలంటే 10 శాతం కమిషన్ తీసుకుంటున్నారంటూ వ్యాఖ్యలు చేశారు. దీనిపై పదేపదే ఈ వ్యాఖ్యలు చేశారాయన. దీనిపై అధికార పక్షం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఎమ్మెల్యే వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు శాసనసభా వ్యవహారాల మంత్రి శ్రీధర్‌బాబు.వివేకానంద సీనియర్ సభ్యులని ఆయన ఇలాంటి మాటలు మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు మంత్రి. ఇష్టానుసారం నోటి కొచ్చినట్టు ప్రభుత్వంపై డిఫమేటరీ మాటలు మాట్లాడడం సరికాదన్నారు. ఆ వ్యాఖ్యలు ఎమ్మెల్యే వెనక్కి తీసుకోవాలని కోరారు. ఈ రూల్స్‌ని అప్పటి ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతీ వాగ్దానం ప్రభుత్వం నిలబెట్టుకుంటుందన్నారు.గడిచిన పదేళ్లలో ఎవరు ఏ సందర్భంలో తీసుకున్నారనే దానిపై సభలో చర్చిందామన్నారు. స్కాలర్ షిప్‌ల అంశం ప్రాసెస్‌లో ఉందన్నారు మంత్రి. సభలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే ప్రవర్తనపై స్పీకర్ గడ్డం ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అనవసర రాద్దాంతం చేసి సభా సమయాన్ని వృథా చేయొద్దని తెలిపారు. చివరకు ఎమ్మెల్యే వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించారు.అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదన్నారు మంత్రి శ్రీధర్‌బాబు. గొడవ పెడితే మైక్ ఇచ్చే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు. మంత్రిగా పనిచేసిన అనుభవం ఉన్న వ్యక్తులు జూనియర్ సభ్యులకు నేర్పించేది ఇదేనా? అంటూ కేటీఆర్‌ను ఉద్దేశించి స్పీకర్ వ్యాఖ్యానించారు.ఈలోగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జోక్యం చేసుకున్నారు. కమిషన్ల ప్రభుత్వం బీఆర్ఎస్ అంటూ మండిపడ్డారు. గొర్రెల పంపిణీ, దళిత బంధు స్కీమ్ వరకు వేల కోట్లను బీఆర్ఎస్ నేతలు వసూలు చేశారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం పారదర్శకంగా స్కీమ్‌లు అందిస్తోందన్నారు.

## సభకు తాగి వస్తున్నారంటూ హరీష్‌రావు కామెంట్స్,

**కేసీఆర్ గురించేనా అంటూ ఐలయ్య కౌంటర్**

తెలంగాణ అసెంబ్లీలో బుధవారం డ్రంక్ అండ్ డ్రైవ్ వ్యవహారం చర్చకు దారితీసింది. రాష్ట్రంలో రహదారుల అంశం మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సీరియస్‌గా మాట్లాడుతున్నారు. ఆ సమయంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్‌రావు తాను కూర్చొన్న సీటులో నుంచి లేచి డ్రంకెన్ డ్రైవ్ గురించి మాట్లాడారు.సభలో కొంతమంది సభ్యులు పొద్దున్నే తాగి సభకు వస్తున్నారని అన్నారు. కొంతమంది సోయి లేకుండా మాట్లాడుతున్నారని, అసెంబ్లీలో డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టు పెడతారా? అని వ్యాఖ్యానించారు. ఎమ్మెల్యే హరీశ్‌రావు చేసిన ఈ వ్యాఖ్యలపై సభలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు భగ్గుమన్నారు.కాంగ్రెస్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య వెంటనే కౌంటరిచ్చారు. బహుశా హరీష్‌రావు.. ప్రతిపక్ష నేత తాగి ఫాంహౌస్‌లో పడుకుని ఉండవచ్చని అన్నారు. దీంతో సభలో అధికార-విపక్షాల మధ్య చిన్న గందరగోళం చోటు చేసుకుంది

# నాగచైతన్య, సాయిపల్లవి శివతాండవం.. తండేల్ శివశక్తి సాంగ్ రిలీజ్ టైం ఫిక్స్

టాలీవుడ్ యాక్టర్ అక్కినేని నాగచైతన్య కాంపౌండ్ నుంచి వస్తోన్న చిత్రం తండేల్ చందూ మొండేటి డైరెక్షన్‌లో రొమాంటిక్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ మూవీలో సాయిపల్లవి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ చిత్రాన్ని 2025 ఫిబ్రవరి 7న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు ప్రకటించారు మేకర్స్. ఇప్పటికే విడుదల చేసిన బుజ్జి తల్లి సాంగ్‌కు మంచి స్పందన వస్తోంది. తాజాగా తండేల్ సెకండ్ సింగిల్ అప్‌డేట్ అందించారు మేకర్స్. శివశక్తి ఫుల్ సాంగ్‌ను డిసెంబర్ 22న తెలుగు, హిందీ, తమిళ భాషల్లో విడుదల చేస్తున్నట్టు ప్రకటించారు. చైతూ, సాయిపల్లవి శివతాండవం చూపించబోతున్నట్టు తాజా లుక్ చెప్పకనే చెబుతోంది. 2018లో గుజరాత్ జరిగిన వాస్తవ ఘటనల ఆధారంగా వస్తోంది తండేల్. ఈ చిత్రాన్ని గీతాఆర్ట్స్‌పై అల్లు అరవింద్ సమర్పణలో బన్నీవాసు నిర్మిస్తుండగా.. అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. తండేల్ నాగచైతన్య-చందూ మొండేటి కాంబోలో రాబోతున్న మూడో సినిమా కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి.




# ప్రభాస్ రాజాసాబ్ విడుదల వాయిదా?




గ్లోబల్ స్టార్ ప్రభాస్ కాంపౌండ్ నుంచి హార్రర్ కామెడీ జోనర్‌లో వస్తోన్న చిత్రం రాజాసాబ్ మారుతి డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రాన్ని 2025 ఏప్రిల్ 10న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్టు ప్రకటించారని తెలిసిందే. సినిమా షూటింగ్‌కు సంబంధించి అభిమానుల్లో నెలకొన్న డైలామాకు చెక్ పెట్టాడు మారుతి. ఈ డైరెక్టర్ బచ్చలమల్లి ప్రమోషనల్ ఈవెంట్‌లో రాజాసాబ్ షూటింగ్ పూర్తయిందని క్లారిటీ ఇచ్చేశాడు. అయితే రాజాసాబ్ అనుకున్న సమయానికి రావడం లేదన్న వార్త ఒకటి మూవీ లవర్స్‌ను నిరాశ చెందేలా చేస్తుంది. రాజాసాబ్ విడుదల వాయిదా పడిందని వార్తలు వస్తుండగా.. మరోవైపు మీరు ఏ డేట్‌కు చూడాలనుకుంటే బాగుంటదో అదే తేదీన రాజాసాబ్ వస్తుందని మారుతి చేసిన కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. మరి రాజాసాబ్ విడుదలపై మేకర్స్ నుంచి అధికారికంగా ఏదైనా ప్రకటన వస్తుందేమో చూడాలి. అంతేకాదు రాజాసాబ్ టీజర్ రన్‌టైం 2 నిమిషాల 15 సెకన్లు అని ఇన్‌సైడ్ టాక్.

# పవన్ కల్యాణ్ ఓజీ సాంగ్‌లో డీజే టిల్లు భామ!



టాలీవుడ్ స్టార్ హీరో పవన్ కల్యాణ్ నటిస్తోన్న మోస్ట్ క్రేజీయెస్ట్ సినిమా ఓజీ సుజిత్ దర్శకత్వం వహిస్తున్నాడు. ప్రస్తుతం థాయ్‌లాండ్‌లో షూటింగ్ కొనసాగుతోంది. ఇప్పటికే షూటింగ్‌కు సంబంధించిన స్టిల్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. కాగా ఈ సినిమాకు సంబంధించిన ఆసక్తికర వార్త ఒకటి నెట్టింట రౌండప్ చేస్తోంది. ఈ చిత్రంలో స్పెషల్ సాంగ్ ఉండబోతుందట.. ఈ పాటలో డీజే టిల్లు భామ నేహాశెట్టి మెస్మరైజ్ చేయబోతుందట. పవన్ కల్యాణ్‌తో నేహాశెట్టి స్టెప్పులేయబోతుందన్న వార్తలపై ప్రస్తుతానికి అధికారిక ప్రకటన ఏం రాకున్నా.. ఈ అప్‌డేట్‌ను మాత్రం ఫుల్ ఎంజాయ్ చేస్తున్నారు మూవీ లవర్స్ అండ్ ఫ్యాన్స్.

ఈ చిత్రంలో గ్యాంగ్ లీడర్ ఫేం ప్రియాంకా ఆరుళ్ మోహన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. శ్రియారెడ్డి కీలక పాత్రలో నటిస్తున్న ఈ చిత్రానికి ఎస్ థమన్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఈ చిత్రాన్ని డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై డీవీవీ దానయ్య తెరకెక్కిస్తున్నారు. మేకర్స్ ఇప్పటికే లాంచ్ చేసిన ఓజీ గ్లింప్స్.. పవన్ కల్యాణ్ పూర్తిగా నయా అవతార్‌లో చూపిస్తూ సినిమాపై అంచనాలు పెంచేస్తున్నాడు. ఈ చిత్రంలో పాపులర్ జపనీస్ నటుడు కజుకి కిటమురా, ప్రముఖ థాయ్ యాక్టర్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు.




# రాజాసాబ్ విడుదల తేదీపై సిద్దు జొన్నలగడ్డ ఫోకస్..

## సూపర్ స్ట్రాటజీతో జాక్ రిలీజ్ డేట్ ఫైనల్

టాలీవుడ్ యాక్టర్ సిద్ధు జొన్నలగడ్డ బ్యాక్ టు బ్యాక్ సినిమాల్లో నటిస్తున్నాడని తెలిసిందే. ఈ క్రేజీ యాక్టర్ నటిస్తోన్న ప్రాజెక్టుల్లో ఒకటి జాక్ బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ SVCC 37గా వస్తోంది. మేకర్స్ తాజాగా విడుదల తేదీపై క్లారిటీ ఇచ్చారు. ప్రభాస్ నటిస్తోన్న రాజాసాబ్‌ను 2025 ఏప్రిల్ 10న విడుదల చేస్తున్నట్టు ప్రకటించగా.. రిలీజ్ వాయిదా పడుతుందంటూ వార్తలు తెరపైకి వస్తున్నాయి. ఈ నేపథ్యంలో జాక్ సినిమాను ఇదే తేదీన విడుదల చేస్తున్నట్టు ప్రకటిస్తూ కొత్త పోస్టర్ విడుదల చేశారు. తాజా లుక్‌లో నిర్మానుష్య ప్రదేశంలో ఓ వైపు జీపు కనిపిస్తుండగా.. మరోవైపు గన్‌ను చూడొచ్చు. రాజాసాబ్ తేదీన వస్తుండటంతో సూపర్ బజ్ క్రియేట్ అవడం పక్కా అని అర్థమవుతోంది. ఈ మూవీని శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర బ్యానర్‌పై బివిఎస్ఎన్ ప్రసాద్ తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. సిద్ధు జొన్నల గడ్డ దీంతోపాటు నీరజ కోన డైరెక్షన్‌లో తెలుసు కదా సినిమా చేస్తుండగా.. మరోవైపు టిల్లు 3 కూడా లైన్‌లో ఉంది.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,